# జడకుచ్చులు

# జడకుచ్చులు

కర్త:

రాయప్రోలు సుబ్బారావు

వెల ౧-౦-౦

బెజవాడ; ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల (లిమిటెడ్) యందు
క. కోదండరామయ్యగారిచే ముద్రింపబడియె.
౧౯౨౫.

జాతిపూవుల స్వచ్ఛంద సౌరభములుక
పరపు మీయాంధ్రజగతి సువర్ణవృష్టి.

# సువర్ణవృష్టి.

# విజ్ఞప్తి

ఇందలి పద్యములు పలుపత్రికలనుండి యేరికొంటిని. ఆంధ్రభారతి, గ్రంథాలయసర్వస్వములు అందు ముఖ్యములు. ఏతత్పత్రికాధిపతుల ఇయ్యకోలున కెంతయుఁ గృతజ్ఞుఁడను. చేర్పఁదలచిన మఱికొన్నిపద్యములు విస్మృతి గహనముపాలై దొరికినవికావు. రసికులకిం దేవియేని రుచించినఁ గృతకృత్యుఁడను.

—గ్రంథకర్త.

కం॥ పాయలు పాయలుగా విడి
పోయిన నా తెనుఁగుకన్నెముంగురులకు వే
ణీ యోగ్యాభరణముగా
నీయెడ జడకుచ్చు లల్లి యిచ్చితిఁ బ్రీతిన్.

# జన్మభూమి

ఏ దేశమేగినా ♦ ఎందుఁ గాలిడిన
ఏపీఠ మెక్కినా ♦ యెవ రెదురయిన
పొగడరా నీతల్లి ♦ భూమి భారతిని
నిలుపరా నీజాతి ♦ నిండుగర్వమ్ము
లేదురా యిటువంటి ♦ భూదేవి యెందు
లేరురా మనవంటి ♦ ధీరు లింకెందు.

ఏపూర్వపుణ్యమో ♦ ఏయోగబలమొ!
జనియించినాడ వీ ♦ స్వర్గలోకమున
ఏమంచిపూవులన్ ♦ ప్రేమించినావో!
నినుమోచె నీతల్లి ♦ కనకగర్భమున.

సూర్యుని వెలుతురు ♦ సోకునందాక
ఓడల జెండాలు ♦ ఆడునందాక
నరుడు ప్రాణాలతో ♦ నడుచునందాక
అందాకగల యీయ ♦ నంత భూతలిని
మనభూమివంటి క ♦ మ్మని భూమిలేదు.

తమతపస్సులు ఋషుల్ ♦ ధారఁబోయంగ
చండవీర్యము శూర ♦ చంద్రు లర్పింప

రాగదుగ్ధము భక్తి ◆ రాజు లీయంగ
భావసూత్రము కవి ◆ బాంధవు లల్ల

దిక్కుల కెగఁడన్న ◆ తేజంబు వెలుఁగ
జగముల నూగించు ◆ మగతనం బెగఁడు.
రాలు పూవులుసేయు ◆ రాగాలు సాగ
సౌందర్య మొగఁబోయు ◆ సాహిత్య మొప్ప

వెలిగిన దీదివ్య ◆ విశ్వంబు పుత్రి!
దీపించె నీపుణ్య ◆ దేశంబు పుత్రి!

అవమాన మేలరా! ◆ అనుమాన మేల!
భారతపుత్రుఁడనంచు ◆ భక్తితోఁ బలుక!

# తమ్ముడా!

శ్రీలుపొంగిన ◆ జీవగడ్డయి
పాలు వాఱిన ◆ భాగ్యసీమయి
వ్రాలినది యీ ◆ భరతవర్షము
భక్తిపాడర తమ్ముడా!

౨ వేదశాఖలు ◆ వెలసె నిచ్చట
ఆదికావ్యం ◆ బలరె నిచ్చట
బాదరాయణ ◆ పరమఋషులకు
పాదు సుమ్మిది తమ్ముడా!

౩ విపిన బంధుర ◆ వృక్ష వాటిక
ఉపనిషన్మధు ◆ వొలికె నిచ్చట
విపులతత్వము ◆ విస్తరించిన
విశ్వమణి యిదె తమ్ముడా!

౪ సూత్రయుగముల ◆ శుద్ధవాసన
క్షాత్రయుగముల ◆ చండశౌర్యము
చిత్రదాస్యము ◆ చే చరిత్రల
చెఱిగిపోయెర తమ్ముడా!

౫ మేలికిన్నెర ◆ మేళవించీ
రాలు కరుగగ ◆ రాగమెత్తీ
పాలతీయని ◆ బాల భారత
పదము పాడర తమ్ముడా!

౬ నవరసమ్ములు ♦ నాట్యమాడగ
చివురుపలుకులు ♦ చెవుల విందుగ
కవితలల్లిన ♦ కాంత హృదయుల
గారవింపర తమ్ముడా!

౭ దేశగర్వము ♦ దీప్తి జెందగ
దేశచరితము ♦ తేజరిల్లగ
దేశ మరసిన ♦ ధీరపురుషుల
తెలిసి పాడర తమ్ముడా!

౮ పాండవేయుల ♦ పదునుకత్తుల
నుండి మెఱసిన ♦ మహిత రణకథ
కండగల చి ♦ క్కని తెనుంగుల
కలిపి పాడర తమ్ముడా!

౯ లోక మంతకు ♦ కాక బెట్టిన
కాకతీయుల ♦ కదన పాండితి
చికిపోవని ♦ చేవమాటల
చేర్చి పాడర తమ్ముడా!

౧౦ తుంగభద్రా ♦ భంగములతో
పొంగి నింగిని ♦ పొడచి త్రుళ్ళి
భంగపడని తె ♦ నుంగు సాధుల
పాటబాడర తమ్ముడా!

౧౧ పసుపుకొంగుల ◊ ముసుగు లెడలగ
కొసలు తీర్చిన ◊ కోరకత్తుల
కసరిపోరిన ◊ గండు యోధుః
పదము బాడగ తమ్ముడా!

# ఆంధ్రమాత

శా. శ్రీలింపొందగ యావదాంధ్రజనమా ♦ తృత్వమ్ము తలీనాత్మ్న తే
జోలీలామృతమాని, దద్బలవదా ♦ త్మస్వత్వంబునన్ తావకో
ద్వేల ప్రాక్తన కీర్తిగీతముల న ♦ ర్థింబాడు నీపుత్ర పు
త్రీలోకమ్మున కేమి దెల్పెదవు సం ♦ దేశంబు నాంధ్రావనీ!

శా. ఆశల్ కౌతుకపూర్ణచంద్రికలు పూ ♦ యన్ మద్దినాచార్యసభాకా
కాశమ్మున్ విడిపోవ, నూతనకళో ♦ త్కర్షాప్తిమై మాతృపూ
జాశోభల్ దయివారు నీశుభదినో ♦ త్సాహంబునీక్షించి, నీ
యాశీర్వాదములిమ్మపుత్రులకు సం ♦ బా! యాంధ్ర దేవీమణీ!

శా. తేటల్ దేరెడు కాంతిపూరముల ను ♦ ద్దీపించు ముత్యాల సు
ప్పేటల్ వోలె ద్వదీయకంఠమున శో ♦ భింపుల్ నిగారించు, చే
నాటన్ జీవనశోషణల్ గనని కృ ♦ ష్ణాగౌతమీ భద్రలన్
గాటంపుందమి ద్రావువారమిదె కాం ♦ క్షాక్షీరమాంధ్రావనీ!

శా. ఆ చాళుక్యనృపాలరత్నముల వి ♦ ఖ్యమ్మంది, శ్రీ కాకతి
క్ష్మాచక్రేశుల లాలనల్ వడసి, కృ ♦ ష్ణప్రాజ్యసామ్రాజ్య పీ
ఠీచంచజ్జయకన్యతో సరసగో ♦ ష్ఠిన్ ప్రొద్దుపోఁబుచ్చు, నీ
ప్రాచీనాభ్యుదయమ్మునెన్నదరు గ ♦ ర్వస్ఫూర్తి తల్లీ! నుతుల్

శా. ఉద్యన్మోహనమై, కుమారజన గ ♦ ర్వోద్రేకమై, యాత్రిలిం
గోద్యానాప్తమధూదయమ్ముగనవీ ♦ నోత్సాహపుల్ వేళ్ళ, నా

విద్యారణ్యయుగంధరాదుల యశో◆విర్భావమ్ము లగ్గించు, చీ
విద్యాస్నాతకులౌనఁ జేసెదకు, దే◆వీ! సంప్రసాదింపవే.

ఉ. జారిన దేశగౌరవముఁ◆జక్కఁగ సదిద్ది, మహాంధ్రమండలీ
భారము శ్లాఘనీయముగఁ◆బాలనఁ జేసినమాన రాష్ట్రముల్
కూరిమినాసఁ జేతురు, తెలుఁ◆గుంబుడమింగయి సేతురయ్య, దీ
ఘారతి నాంధ్రపుత్రులు! జ◆గజ్జనధర్మము దృష్టినిల్పుచున్.

శా. ఉల్లాసమ్మున మాతృసేవ సయిపై◆సజ్జాతలూగంగ నా
పల్లీ పక్కణ దిగ్దిగంతర తలీ◆ పర్యంత వేఁగీభువిన్
జల్లుండాంధ్రమహావ్యయప్రథమపూ◆జాపుష్పముల్ ప్రేమపుం
ద్రాళ్ళంగట్టుఁడు యూవహాంధ్రజనసం◆తానమ్ము నాపైహితుల్.

సీ. రణరక్తబంధురా◆రుణమైన ఖడ్గతి
క్కన కత్తికడిగిన◆కదనభూమి ౧
అమృతాక్షరవికాస◆మయిన యా సుకవి పో
తన లేఖిని ప్రశాంతిఁ◆గనినచోటు ౨
భాషాకుమారిక◆బ్రపుఁబెండ్లియైన
కృష్ణరాజ్యము వెలిం◆గినతలమ్ము ౩
నానావిదేశనా◆గానీక విపులాశ్ర
యంబైనకేవురా◆పటినతావుర

---

౧. పాతేటియొడ్డు, ౨. ఒంటిమిట్ట, ౩. విద్యానగరము, ౪. బాపట్లసమీపపు మోటుపల్లి.

సీ. పాడయి శిలావశిష్టమై ♦ ప్రాప్తకాల
మనుభవించుచు, నుండియు ♦ నక్కటకట!
బ్రతికిచెడ్డయాంధ్రులు పూర్వ ♦ వైభవంబు
చాటెడిని నాలకింపుము ♦ శాంతమతుఁడ!

మ. కలదాంధ్రోద్యమవల్లికాకుసుమ రే♦ఖామాలికాకాంతి తుం
దిలశోభాంకురపుంజముల్ భరతమా♦తృస్ఫీతచూడామణిన్
కలితచ్ఛాత్రుల నందగింపఁగల భా♦గ్యంబింక, నీసాంగమం
గళకళ్యాణముఁ బాడఁబుత్రికలె వే♦డ్కన్ వత్తురా నాఁటికిన్.

శా. సంతోషింపగదమ్మ! యాంధ్రజననీ! ♦ సారస్వతస్నానవి
శ్రాంతిప్రీతుల, నీదుపుత్రకుల, దీ♦క్షాబద్ధులంజూచి ని
శ్చింతన్ సోదరులార! భూజననిఁ బూ♦జింపుండు బ్రహ్మార్పణో
దంతవ్యక్తిమనోబలమ్మున దథా♦స్తంచున్ ఋషుల్ పల్కఁగన్

# ప్రబోధము

అమరావతీపట్ట ♦ ణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థా ♦ పించునాఁడు
ఓరుగల్లున రాజ ♦ వీరలాంఛనముగాఁ
బలుశస్త్రశాలలు ♦ నిలుపునాఁడు
విద్యానగర రాజ ♦ వీథులఁ గవితకు
పెండ్లిపందిళ్ళు గ ♦ ట్టించునాఁడు
పాట్నాకి సమీప ♦ మున నాంధ్రసామ్రాజ్య
దిగ్జయస్తంభ మె ♦ త్తించునాఁడు

గీ. ఆంధ్రసంతతికే మహా ♦ భిమాన
దివ్యదీక్షాసుఖస్ఫూర్తి ♦ తీవరించె
నామహావేశ మర్థించి ♦ యాంధ్రులార!
చల్లుఁ డాంధ్రలోకమున న ♦ క్షతలు నేఁడు॥

సీ. తనగీతి యమునా ♦ తటిని పాటకులనుగా
దిద్ది వర్ధిల్లిన ♦ తెనుఁగువాణి
తనపోటులు విరోధి ♦ తండంబులకు సహిం
పనివిగా మెరసిన ♦ తెనుఁగుకత్తి
తనయందములు ప్రాంత ♦ జనుల కభిరుచి వా
సన నేర్ప నలరిన ♦ తెనుఁగురేఖ
తనవేణికలు వసుం ♦ ధరను సస్యశ్యామ
లను జేయఁ జెలఁగిన ♦ తెనుఁగుభూమి

గీ. అస్మదార్త్రమనోవీథి ◆ నావహింప
జ్ఞప్తి కెలయించుచున్నాఁడ! ◆ చావలేదు
చావలేదు ఆంధ్రులమహో ◆ జ్జ్వలచరిత్ర
హృదయములు చీల్చిచదువుఁడో ◆ సదయులార!

సీ. కృష్ణాతరంగ పం ◆ క్తిఁ త్రొక్కి త్రుళ్ళింత
నాంధ్రనౌకలు నాట్య ◆ మాడునాఁడు
ఇంటింట దేశి సా ◆ హిత్యదీపములతో
నాంధ్రతేజస్సు గా ◆ పాడునాఁడు
సుకుమారశిల్ప వ ◆ స్తు ప్రపంచమునందు
నాంధ్రనైపుణి పంత ◆ మాడునాఁడు
సమదసేనావ్యూహ ◆ జయపతాకల క్రింద
నాంధ్రపౌరుషము చెం ◆ డాడునాఁడు

గీ॥ చూచి, సంతోషమున తల ◆ లూఁచి, గర్వ
మూచి, ఆంధ్రపుత్రీపుత్రు ◆ లందఁగలరు
శాంతి, సందాక లేదు వి ◆ శ్రాంతి మనకు
కంకణావిసర్జనల కిది ◆ కాలమగునె॥

# పుస్తకము

నిండాఱఁబాఱు న ◆ ఖండగోదావరి
దాగిన చాళుక్య ◆ నాగరికత,
పాడైన పెనుకోట ◆ గోడల దీర్ఘధ్వని
ప్రఱువోవు కాకతి ◆ ప్రాభవమ్ము
పల్లెపదాల జీ ◆ పముని ల్పికొన్న వ
ల్నాటివీరుల రక్త ◆ నాళపటిమ,
కడలేకయేడ్చు తుం ◆ గాభద్ర కెరటాల
మఱఁగిన ప్రాజ్యసా ◆ మ్రాజ్యభరము

తే. గీ. హృదయములువిన పలుకక ◆ చదువుఁజెప్పు
పుస్తకతపస్విని తెలుంగు ◆ పూలపాదల
నిలిచి సేవాశుకమ్ములఁ ◆ బిలిచిపిలిచి
స్థిరత పాడించుగాత జా ◆ తీయగీతి॥

సీ. ఆచారమునకు దా ◆ స్యముఁజేయుచును వంట
యిల్లుదాటఁగలేని ◆ యిందుముఖుల,
ఉదయాస్తమయములు ◆ నొడలిచెమ్మటఁదీసి
క్షేత్రసేవలుజేయు ◆ సేద్యగాండ్ర,
బ్రతికినన్నాళ్ళు తీ ◆ ఱనికస్తి, రెక్కలు
విఱిచిజీవించెడు ◆ పేదజనుల,
అక్షరపంక్తులె ◆ యరయరాదనుచు, దు
ర్గతులఁ ద్రోసిన చెప్ప ◆ రానివాండ్ర,

తే. గీ. పూలతో నిండి కన్నారద ♦ నాలు చిన్నె
పుస్తక నికుంజపుంజాళి ♦ పొంతఁ బిలిచి
"నా జనము, నాదు దేశ" మ ♦ నంగఁ జాలు
ఇంత జ్ఞానభిక్షాదాన ♦ మిమ్ము తల్లి!

సీ. ఆంధ్రుల శిల్ప వి ♦ న్యాసంబు చూపించు
కలిమిఁ గోపురముల ♦ గలదటంచు
ఆంధ్ర నాగరికత ♦ కల్యాణచిహ్నములైన
గానసాహిత్యముల్ ♦ గలవటంచు
ఆంధ్ర భాగ్యమ్ము మో ♦ యగ గౌతమీకృష్ణ
దరులను నావలు ♦ దిరిగెననుచు
ఆంధ్రవీరులకు స్వ ♦ ర్గాతిథ్యమిచ్చి పా
టలు పాడిన యుగమ్ము ♦ కలదటంచు

తే. గీ. చెప్పి యొప్పించు పుస్తక ♦ శ్రీకుమారి
యందగింపఁగఁ గల యాల ♦ యములు గట్టుఁ
డాంధ్రదేశమునం దెల్ల ♦ నాంధ్రపుత్రు
లాప్తమానవసంఘ సే ♦ వానురక్తి॥

# వసంతము

[శ్రీ రవీంద్రనాథ ఠాకూరు విరచితము.]

నేను వచ్చానమ్మా ♦ నేనువచ్చానె
ఆలసింపక రారె ♦ యాడుకొందాము.

* * *

ఏడాది తొలికౌగి ♦ లెచటదాచారె?
నా పూలపల్లకి ♦ నెపాంత నిడిరె?
తేనె వసంతాల ♦ తీర్థమ్ములాడి
పసుపుకోకలు పిరుం ♦ దసియాడ దాల్చి
నేను వచ్చానమ్మా ♦ నేను వచ్చానె
ఆలసింపక రారె ♦ యాడుకొందాము.

వేకువే వికసించు ♦ వేసాలమొల్ల!
ప్రొద్దుప్రొద్దునపూయు ♦ ముద్దైనరోజా!

మవ్వముల్ రువ్వేటి ♦ మధ్యాహ్నమల్లె!
అందాలుపిదికేటి ♦ సందెసంపంగి!
పరిమళం బెగబోయు ♦ పచ్చగోరంట!
పైరగాలికినవ్వు ♦ పడుచుగేదంగి!

నేను వచ్చానమ్మా ♦ నేను వచ్చానె
ఆలసింపక రారె ♦ ఆడుకొందాము.

* * *

చూచినానోయి కు ◆ చ్చుల పూలరంగ!
నీముద్దురూపు వ ◆ న్నెలకోడెకాడ!
చిగురుపాగా చెంగు ◆ లెగిరి జీరాడ!
పడుచుప్రాయము ఠీవి ◆ పగిలిపోవంగ
తోపుచీరెలమూవి ◆ దాపలిదిశల
విరజాజిపందిళ్ళ ◆ వెలవలిపోదల
  నిన్ను జూచానోయి ◆ నెఱజాణతునక!
  నీకు చిక్కానోయి ◆ పోకిళ్ళపుట్ట!

*    *    *

ఎవ్వరే ననుబల్క ◆ రించేరు ఇచట
మురళివాయిస్తు నే ◆ పోవుచుండగను

*    *    *

మోహికొన్నాను నేను ◆ మన్మథాకార!
నిలుపంజాలనిరక్తి ◆ నిన్ను పిల్చేను.
నిన్ను జూడకమున్నె ◆ నీదివ్యమూర్తి
నీపూతవాసనల్ ◆ రాపాడి నన్ను
నాచిత్తబలమెల్ల ◆ దోచెంగదోయి!
నాగర్వరాగంబు ◆ లాగెంగదోయి!
నిన్నెఱుంగకముందె ◆ నిన్ను భావించి
ప్రేమించినానోయి ◆ బేలనై స్వామి!
  మోహికొన్నాను నేను ◆ మన్మథాకార!
  నిలుపంజాలనిరక్తి ◆ నిన్ను పిల్చేను.

*    *    *

తొలిజాము చల్లగా ♦ తొలగినపిదప
ఆటపాటలరక్తి ♦ సొలసిన వెనుక
వీథిలోపల ధూళి ♦ వేడియెత్తంగ,
కడవల నీరాన ♦ కాకు తేగంగ,
వేసవి తలసూప ♦ నేసొక్కి సోలి
నిష్క్రమింతా వేళ ♦ నిలుతురే మీరు?
    ఎవ్వారే నను బల్క ♦ రించేరు ఇచట
    మురళివాయిస్తు నే ♦ పోవుచుండగను.
నేను వస్తానోయి ♦ నేను వస్తాను
మొగ్గమల్లెను నేను ♦ మురిపాలమొలక!
నీయుత్తరీయంపు ♦ నీడబట్టికొని
నీకప్పురపుతమ్మ ♦ నిగ్గునందికొని
నీనిల్వుతిలకమ్ము ♦ లోనచెమ్మగిలి
నీరాగమాలలో ♦ దారమైపెనగి
వలపుతో కడదాక ♦ నిలిచియుంటాను
ఆసతో నందాక ♦ అంటియుంటాను.

*        *        *

సన్నజాజిని నేను ♦ సరసాలచైత్ర!
తేనెచిన్కను నేను ♦ తీపారుపుత్ర!
నీ సిగపూలలో ♦ వాసనై యణగి
నీకంఠమాలలో ♦ రేకునై కలసి
పూలు రేకులుకూడి ♦ పొలుపారుదాక
తమ్మితూడును గూడి ♦ తనివొందుదాక

నీ వాక్కుకర్థమై ♦ నే వెల్గుతాను
నీ చూపుపాపనై ♦ నే నటిస్తాను.

* * *

ఎడబాట్లుకలిగేటి ♦ యెండకాలమున
ననుపీడక కృశించు ♦ ననరాణిమొవతె?
నా వేణువున కరు ♦ ణామృగానాది
అప్పగింతలుపాడు ♦ నార్ద్రికాలమున
ఎల్లెడ కారాకు ♦ లల్లాడు వేళ
అంటియుంటా రెవ్వ ♦ రపుడు నాదండ.

* * *

గన్నేరుమొగ్గనే ♦ గరువాలగడ్డ!
నిన్ను మోహించాను ♦ నిండామకూర్మి
నీదు కౌగిట నన్ను ♦ నిలువనిమ్మోయి
నీశయ్య నన్ను రా ♦ ణింపనిమ్మోయి
నీనవ్వు చల్వలో ♦ నాననిమ్మోయి
నీలాలనసుఖాన ♦ సోలనిమ్మోయి.
నేను వస్తానోయి ♦ నేను వస్తాను
వచ్చి నీవెనువెంట ♦ వలచియుంటాను.

* * *

మందారమును నేను ♦ మాధ్వీపిపాసి
నీదు వచ్చునిరూపు ♦ నేకోరినాను
పకిన్నెగన్వారాన ♦ ఎలుగెత్తి మమ్ము

పిలిచితో ఆముద్దు ◆ పిలుపులోపలనె
కలదు నీదువిరహోగ ◆ గద్గదస్వరమె.
నేనెఱుంగుదునోయి ◆ నీరహాస్యములు.

*　　　　*　　　　*

ఎందుకో ఆలస్య ◆ మెందుకో అలత
ఏందుకో సందేహ ◆ మెందుకో కొఱత
అందుకోవోయి! మో ◆ హనసూత్రధారి
నాప్రేమపూస లం ◆ దపుదండగట్టి.

# శుక్తి

వాఙ్మయ మహాదధింబడి ప్రాకులాడు
దహరహము నేను; శ్రాంతి విశ్రాంతిగాఁగ
తారకలు సూపిన దిశాపథంబుఁ బట్టి
రాగిణుల[1] కాళ్లయందెల రవళి నెనసి.

* * *

నీరదములు నర్తించిన దారులందు
కాలఖేలన మొందెందుఁ గలయఁ ద్రిప్పి
నందు నందెల్లఁ బారవశ్యమునఁ బోదు
పరిమళము త్రిప్పు తుమ్మెద బాలలీల.

* * *

లేదు లేదు నిర్బంధపాలిత పథంబు
నా సువర్ణతరణికి విలాసమణికి.

* * *

ఒక్కవీచి ముంపఁగ మఱియొక్కవీచి
తేల్పఁగ, నగాధ పాతాళ తిమిరమొక్క
మాఁ అపారనభం బొక్కమాఱుఁ జూతు
పగలు రేలు పాటించెడి ప్రాణిపోల్కి.

* * *

కాటియందలి ధూమాంధకారభరము,
వడకటింటి కర్పూర దీపపు మెఱుంగు,

---

1 గాన పక్షమందు రాగశబ్దము స్త్రీవాచకము

నొక్కగతిని నానావక దిక్కుఁ దెలుపు
లేదు వ్యక్తికి ఛాయావిభేదమతము.

* * *

పోయిపోయి సంపాదింపనాయె నాకు,
ఒక్క శ్రావణ రజనీ వియోగవేళ
చినుకువన్నెల ముత్యపుఁ జిప్పయొకటి
తొలగిపోని తారకలె యిందులకు సాక్షి.

* * *

కడల కరడులు కరడులై వెడలుచుండె
మధుర జలధరపంక్తులు,—మాతృగర్భ
కుహరమునుబిడు ప్రేమ పంక్తులవిధాన
హ్లాదమును రామణీయము నందఁ బ్రకృతి.

* * *

లసదుమఃకంఠధవళమాలలు గనఁబడె
నెలలబాలెంత స్తన్యధారలవిధాన,
భావరేఖయుఁ గుటిలకంపనముపూనె
సుప్తవిరహిణి భ్రూలతాక్షోభఁబోలి.

* * *

ఆమధురశక్తిహస్తము నందగింప
కడలియొడ్డెక్కితిని;—కాని గానవైతి

కలయు వెదకియు నందెందు దొలుత నేను
దిగినసన్నపురేవ వేమి దృగ్భ్రమంబొ?

*　　　*　　　*

తీరమునకుమాఱొడ్డి యుద్భిన్నములయి
క్షుభితకల్లోలగతిఁ గొట్టికొనెడి యలల
గాఢకోలాహలంబింత గానరాదు
మెత్తని యిసుకపడకల నొత్తిగిల్లి.

*　　　*　　　*

అతివిశాల, మతిస్నిగ్ధ, మతిమనోజ్ఞ
మయిన యాతీరసికతాపథాంచలమున,
ఒకనియడుగులజాడ, వేరొకడువచ్చు
వఱకె నిలదు పారావారపాలనమున.

*　　　*　　　*

లేచిపడి నశించిన ప్రతివీచియందు
నుదయమందు వేఱొకనూత్న ముదితవీచి
చెఱఁగిపోయిన ప్రతిపాంథుచరణచిహ్న
ములను వేఱొకనికి శుద్ధతలముదొరకు.

*　　　*　　　*

ఆవిలాసము నాహ్లాదయము హరించె
రజనిసంధ్యార్కసాయ చిత్రమునుబోలె,

తిరుగుడింక, స్వచ్ఛందసుందరవిపంచి
కాలతావశమగు స్వరగతివిధాన.

* * *

ఏను దెచ్చిన హృదుశుక్తిలోని జాతి
ముత్యములను లోకముముందుఁ బోయువాఁడ
హృద్యమై యెప్పువాసిని నేఁకొనుఁడు
అభిరుచిఁ గొలంది రౌద్రసౌమ్యములఁ నరసి.

* * *

సొగసుహృదయము సుకుమార సుమముబోలె
చేతి కందించువాఁడ రసికజనులకు!
కంఠమాలల ధరియింత్రొ గౌరవమున
రేకలనుజించి యువల పాఱేయునంత్రొ!

* * *

రుచిచకితమైన హృదయసరోజగర్భ
మందుఁ గందళించిన భావ మంద మొందె;
వాణిమై మెప్పు వెలువడు వదనమందు
అపుడె సుకవిక్షేస్వాధీనమయ్యెఁ గవిత.

# వసంతవికాసము

౧

తరుణ కుసుమశిఖా సూత్రధారివగుచు
ముసురు లేఁతల ఛదము లాఁదవనిక
నిఖిల తరుజగతికిని నందించినావు
సహృదయానందరాగ రంజనము చైత్ర!

౨

కలికికోయిల గొంతులో మొలకగీతి,
పోయఁగవుఁ బూలపొత్తులఁ దీయతేనె,
పోసితో యెప్పు డప్పుడే పులకరించె
నాహృదయశయ్య కవితోపగూహనమున.

౩

కొమ్మ కొమ్మను, నాకు నాకును నలంది,
పూవు పూవునఁ, జివురు చివురునఁ జిందఁ
జిలికితివి నూత్నచైత్ర కాశ్మీరరుచులు
పుడమి నవకమ్మునకు వన్నెలిడ వసంత!

౪

మోళ్ళు మోసెత్త నిల మూలమూలలందు
నందమొగఁబోయు చైత్రుని యాగడముల
కీడ్వఁబడి మేలిమంచు గుంత యెత్తె గగన
భామ, తనకన్నె తపసెల్ల భంగపడఁగ.

౫

మోదమున మోజుపడి కుసుంభాంబుకాల
మంగగించిన యవని నానందబద్ధ
నయనములఁ జూచి చూచి యున్మాదియయ్యె
మధుతపస్వి కింకేభావిపథమొ నడవ?

౬

పొదలవాకిండ్లు తెఱచి యాపుష్పపుత్రి
కలకు, నూతనావిర్భావ కోమలాస్థ
రేఖ లెత్తించె స్వచ్ఛంద ప్రియుఁడు చైత్రుఁ
డార్ద్రరాగాత్మతలు సల్లి యవనిమీఁద.

౭

ఏమిటికిఁ బొంచిపొంచి లాలించెదోయి!
బాళి బాల గులాబీల జాలిమాలి,
మొగములెత్తవు; లజ్జచే వలపుమొలక
దాటిరాలేక ఱెప్పల దాగులాగు.

౮

చక్కని నభంబు రంగులఁ బిక్కటిల్లె
నిండుజవ్వని యరుణంపు గండముట్లు,
రాగగీతలఁ జెలరేగె భోగపవనుఁ
డప్సరసల నృత్యోత్సవ లిప్సలీల.

౯

వీధికడపటి వ్యాకుల వేణుకుంజ
మాలపించె హ్లాద మనోజ్ఞమయిన పాట,
కోమలసమీరుఁ డాడించు కులుకుకొమ్మ
త్రిప్పులనుగూడ గానమే రేకలెత్తె.

౧౦

పవను నెమగుల రవళికఁ బట్టికెరలి
కెవ్వుకెవ్వున నవ్వు పక్షినిచయంబు,
తల్లిపొలకువ నాలించి దాదిపోలఁ
గిలకిలల మేలుకొను బాలికలవిధాన.

౧౧

పత్రవస్త్రాపహరణ విచిత్రుఁడయిన
శిశిరు వివృతవిజ్ఞాన సీవరించి,
చిగురుచెంగావి కోకలిచ్చితివి శుభవ
నీమతల్లుల సంవృతనీతి నెఱిఁగి.

౧౨

మొగలిరేకుల మును వర్షపుత్రకుండు
వ్రాసిన శుభాక్షరంబులు మాసిపోవె,
అధరరేఖవంటి కషాయ మధురపల్ల
వమున నీవైన చెరఁగని పంక్తి నిలుపు.

౧౩

ఏదెసను త్రెంచితి జగంబు నేమరించి
మధురగీతా సరసిగట్లు మధుపిపాసి !
అఖిల మహానందసుఖసుప్త మయ్యె నింక
మేలుకొలుపు వైతాళికు లేలరారు !

౧౪

తేనెఁ దిని నర్తనాసక్తిఁ దిరుగు నళులు
పాయలై పాయలై గానఁబడియెఁ గడల,
స్నానగంధవాసనలు సాంద్రముగఁ బెరయ
నాఱవిడచిన మధులక్ష్మి యలకలనఁగ.

౧౫

ఇగురుమావులఁ గోడెకోయిలల లేపి,
మిసమిసలపూల చెఱుఁగులఁ బసపుఁబూసి,
పచ్చివలపుకాకల నెట్టుపడిన రాగ
సరళిఁ బాడించెదు వసంత ! జగతిచేత.

౧౬

సమదపికములు పాడు స్వచ్ఛందగీతి,
దక్షిణసమీరుఁడేగు స్వతంత్రవీధి,
స్వేచ్ఛగాఁ బూచె మంగళగుచ్ఛలతలు,
జగతినేల నూత్నప్రాణ మెంగయు దిశ.

౧౭

సుఖనిశీథము, గీతికాముఖరపథము,
సరసపవనము, సుమదళచకితవనము,
పెనఁగి నిలువంగనీయవు మనసులోని
ప్రియగతులఁ గంఠముఖమునఁ బెకలకుండ!

౧౮

చచ్చిపోవు కోరికల స్థానములను
చిగురుచేవలు మొలుచు సౌష్ఠవముగనుచు,
మృత్యువున కేలా భీతివహింత్రు జనులు
అవల స్వచ్ఛందసౌందర్య మబ్బుచుండ.

# శేషచైత్రము

ఇరుగు పుట్టిండ్లలో ♦ నెదిగిన యెలమి
కొమ్మల యొడలలోఁ ♦ గులికిన కలిమి
మృదువనస్పతులలో ♦ మొలగిన చెలిమి
వైశాఖమును జూచి ♦ వదలదే చైత్ర!

౨

పూల కౌగిండ్లలో ♦ నోలలాడితివి
సరసుల పొత్తులో ♦ సఖ్య మాడితివి
పసిపైరగాలిలో ♦ పరువు లాడితివి
మండుటెండల సవి ♦ మానెదే చైత్ర!

౩

రమణుల చరణాల ♦ రాచిన లాక్ష,
అబలల యధరాల ♦ నంటిన తమ్మ,
కన్నెల నుదురుల ♦ కందిన చాదు
ఎన్నాళ్ళు మురిపెమో ♦ మెఱుఁగుదే చైత్ర!

౪

కోయిల పాటలోఁ ♦ కోమల స్వరము
మలయమారుతములో ♦ మధురవాసనలు
కలికి పూగుత్తిలోఁ ♦ గమ్మని మధువు
అనుభవిం తెందాక ♦ నందాల చైత్ర!

౫

పత్త్రాలు రాల్చితి ♦ పచ్చనిచెట్ల
జీవనక్షామమ్ముఁ ♦ జేర్చితి నదుల,
పనిపాట లావల ♦ బంపితి విండ్ల,
చాలదే నీపాలి ♦ జయమింకఁ జైత్ర!

౬

మధుపాతమున భూమి ♦ మరపించినావు
సుఖరక్తిఁ బ్రజలను ♦ పాలించినావు
పగలు దీర్ఘములుగాఁ ♦ బాటించినావు
చాలవే యీనాళ్ళు ♦ చక్కని చైత్ర!

౭

కష్టమో సౌఖ్యమో ♦ గడపితి విచట
నీ మంచి కాలంబు ♦ నీటుగో వెగయు
దుఃఖింప కవసాన ♦ దురవస్థ కిపుడు
కాలచక్రము నాప ♦ గా లేము చైత్ర!

౮

నవనవ లాడేటి ♦ చివురాకులెల్ల
కఱకెక్కెనెండ కా ♦ కలుబోలె ముదిరి,
సప్వవాతములు దు ♦ స్సహములై రేగ
నిప్పులు గ్రక్కుచు, ♦ నెంప్యంపు చైత్ర!

౯

నీ సౌఖ్యసంపదల్ ♦ నీ భోగరుచులు,
గ్రీష్మున కిట్టు ల ♦ ర్పింపఁగా వలసె
నంచు నాకులపడ ♦ కవసాన చైత్ర!
ఉదయాస్తమయతత్వ ♦ మిదియె సు ష్మలను!

# పూవు

౧

చెలియల సిగలలోఁ ♦ జెలువారు పూవ
పడతుల జడలపై ♦ బవళించు పూవ
సఖుల ముచ్చటముళ్ళ ♦ సవరించు పూవ
లలనావతంసమ్ము ♦ లను గుల్కు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కోపూవ!

౨

అఱవిచ్చి సిగ్గులన్ ♦ గరఁగేటి పూవ
మొగ్గపై మోజులన్ ♦ మొలిపించు పూవ
పూచి శోభనములన్ ♦ బోదివిన పూవ
దళముల కౌఁగిలిం ♦ తలఁజొక్కు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కోపూవ!

౩

చిగురాకు మఱుఁగునఁ ♦ జెలువారు పూవ
కొమ్మలసందిళ్ళ ♦ గొనలెత్తు పూవ
ఎండకు కాగని ♦ యెలపూత పూవ
వెన్నలన్ పేరని ♦ వెలుతురు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కోపూవ!

౪

కడుపులో తేనెలు ♦ కల కన్నెపూవ
తనువున గంధాలు ♦ దయివారు పూవ

రెక్కల సందాలు ♦ గ్రక్కేటి పూవ
మోమున లావణ్య ♦ ములు రాలు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కో పూవ!

౫

పసుపు కేసరములన్ ♦ మిసిమించు పూవ
నిగనిగ సొగసులన్ ♦ బిగివోని పూవ
పెండ్లింట్ల పాలించు ♦ ప్రేమంపు పూవ
వీరుని కంఠాన ♦ విప్పారు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కో పూవ!

౬

కాపుకన్నియ కొప్పు ♦ కైసేయు పూవ
ఉపవనాల నుయ్యాల ♦ లూగేటి పూవ
తోటకంచెల వన్నె ♦ తోఁ బూచు పూవ
అడవిడొంకల నంద ♦ మయియొప్పు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కో పూవ!

౭

సెలయేటి పాటలన్ ♦ జెవియొగ్గు పూవ
తుమ్మెద సఖులతో ♦ తుళ్లేటి పూవ
పైరగాలికి విచ్చి ♦ వర్థిల్లు పూవ
రంగుల రాశివై ♦ రాణించు పూవ
పోవటే! మాతల్లి ♦ పూజ కో పూవ!

౮

కళలకళ్యాణివే ◆ కమ్మని పూవ
సౌందర్యసరసివే ◆ చక్కనిపూవ
భావాలబరిణవే ◆ బంగారు పూవ
చిన్నెలచిలుకవే ◆ సింగారి పూవ
పోవటే! మాతల్లి ◆ పూజ కోపూవ!

౯

పెరిఁగినా! తరిగినా! ◆ ప్రియమేనె పూవ
చచ్చినా! బ్రదికినా! ◆ స్వర్గమే పూవ
ఓడినా! గెలిచినా! ◆ యొప్పేనె పూవ
తొలఁగినా! కలసినా! ◆ తోడేనె పూవ
పోదాము! ఆతల్లి ◆ పూజకే పూవ!

శమీ శమయతే పాపమ్। శమీ శత్రువినాశనీ
అర్జునస్య ధనుర్ధారీ। రామస్య ప్రియదర్శనమ్.

కృష్ణవేణీహారితసస్య ◆ పృథివియందు
ఖ్యాతమీపుణ్య కళ్యాణ ◆ కంఠసీమ
తుంగభద్రాశుభోపాంత ◆ రంగములను
అందికొనుము. శమీలక్ష్మి! ◆ యాంధ్రపూజ.

శ మీ పూ జ.

# పూజ

౧

చందమామ పూవెన్నెలల్ ♦ జల్లులాడ
వీళ్ళు పులకరింపఁగ సెల ♦ యేళ్ళు పాడ
విశ్వమునఁ బచ్చతోరణాల్ ♦ విరిసియాడ
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౨

ఎవరు తేళ్ళను వరపేది ♦ పొదలు వెదల
చిన్ని మొక్కలు సైతము ♦ చేసగ్రక్క
తీర్థ మురళియు మ్రోగను ♦ జీవరుతుల
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౩

పొంగిపొడిచిన నదులెల్ల ♦ క్రుంగఁజూచి
ఆకసముఁ బ్రాకు వరదగూ ♦ ళ్లణఁగ గాంచి
త్రుళ్ళి త్రోపాడు మేఘముల్ ♦ తొలగనరసి
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౪

సస్యములకుఁ బాలిచ్చు వా ♦ త్సల్యవతులు
మంగళతరంగిణులు, ధీర ♦ భంగి చెప్ప
నాలకించితి భావర ♦ హస్యములను
వ్రేలవే! తల్లిమెడనుపూ ♦ జాలలంతి!

౬

చెరగిపోని చక్కని లిపిఁ ♦ జెక్కినారు
ఊాల భాగ్యభాంత శాస ♦ నాల ఋషులు
వానదెబ్బల తుప్రిష్వడు ♦ హాసె, చదివి
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౭

తెలుఁగునెత్తుట వెలిగిన ♦ దీపకళలు
తెలుఁగుపాలఁ బేరిన మీఁగ ♦ డల తరకలు
తెలుఁగుతేన తీయందన ♦ మ్ములను దనిసి
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౮

భక్తుఁడొక విగ్రహము తల ♦ పయినముంచ
వీరుఁడొక ఆయుధము మీఁద ♦ బెట్టి గొలువ
కర్షకుం డొక కాడికిఁ ♦ గట్టి మ్రొక్క
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౯

కన్నె పసుపక్షతలు సల్ల ♦ గౌరిపేర,
దేవిపేర కుంకుమను శా ♦ క్తేయులీయ,
విప్రులు సరస్వతీదీక్ష ♦ విరులొసంగ,
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౯

కవులు కవితామధువుచే జ ♦ గమ్ముఁ దడుప,
శిల్పకులు కుంచికూలఁ దేట ♦ తెలుపు దిద్ద,
గాయకులు గాత్రరక్తి రా ♦ గములనెత్త
వ్రేలవే! తల్లిమెడను పూ ♦ జాలలంతి!

౧౦

పంజరములోని చిలుకల ♦ పాటలందు,
అడవిలోని గోర్వంకల ♦ నుడులయందు,
ఒక్కటే శ్రుతిచెదరక ♦ పిక్కటిల్లె
వ్రేలవే! తల్లిమెడనుపూ ♦ జాలలంతి!

# విరహవీధి

హేమపాత్రల చందన ◆ మెండిపోయె
ద్వారములు వెలాయుచున్నవి ◆ హారములను
సోనలం దింకె స్నానిక ◆ సాయగంధ
మబల ! రమణకోసము నగ ◆ మయి కృశింతు.

గీ. చెక్కుచెదరని చూకట ◆ చిక్కువడియె
వేణిబంధము శిథిలమై ◆ పడుచునుండె
కరఁగి జారిన తిలకరే ◆ ఖలను చూడవ
వతివ! రమణుఁడాహరించె నే ◆ యూర్ధ్వ్రిహ్మాదిని.

గీ. వాలుపొంగినగతి పొంగు ◆ ప్రణయరక్తి
నాపుకొనలేని సమయ ప్రా ◆ యంబుతోడ
నమ్మి రమణికి నీమన ◆ మమ్మికొంటి
వువిద ! యీమేఘమాసన ◆ వేదనములు.

# పిలుపు

నిశలు పులకించెఁ గనులకు నిదుర రాదు
పైదలీ! యేమిటికి నన్ను బాధపెట్ట?
ఏపాడలదా? పాట నీ హృదయముదళన
దారుణములైన సన్నగీతమ్ము లెత్తి. ౧

నావిరహగంధగీతి కన్యాయముముఁ జెప్ప
శిరసు లెత్తుచు నున్నవి చిగురుపూవలు,
నవ్వుచున్నది కడల నందంపునందె
కావిరంగుల రంగైన మోవివిరిచి. ౨

కొసరియాకుంబసపు చెఱఁగులనులాగు
గంధవహుని కౌఁగిటనుండి కరుణపదము
లల్లుచున్నది ప్రకృతులఁ బ్రాయంపువంశి
నాహృదయ వేదనాలాపనములఁ గరఁగి. ౩

వలపు పచ్చనిదని రక్తిమొలవఁబాడి,
విరహ మరుణమని యెద తపించ విసివి,
చెలిమి నల్లనిదని విరసింతు విపుడు
ప్రేమ ధవళిమయని యింక వినుతు వెపుడు! ౪

# మధుమాలి

ఆకసమ్మునఁ బూవులే యందగించె,
వసుధకడుపునఁ బూవులే పవ్వళించె,
ఆలయమ్మునఁ బూవులే యాటలాడె,
ఏలపాడదు తుమ్మెద పూలపాట. ౧

పవనుకౌఁగిటఁ బూవులే సవదరించె
హృదయమందునఁ బూవులే రేకులెత్తె;
తోఁటలోపలఁ బూవులే తొలకరించె,
ఏలపాడదు తుమ్మెద పూలపాట. ౨

ఎన్నియెన్ని భవంబుల నేమియేమి
పూజలను జేసి పట్టితీ పూలనోము!
చైత్రు సహవాససుఖము లేచాయ నబ్బె
తేటసేయుము తుమ్మెదా! పాటఁబాడి. ౩

## తుమ్మెద.

కష్టములను శారదచంద్రికలవిధాన,
దుఃఖములను తొల్కరివానతునుకలట్లు,
లనుభవించితి,—చిత్త మాహ్లాదపులక
వివశమయి సేయునృత్యముఁ గా విడువకుండ. ౪

స్తన్యభరశీతలంబైన జననియొడిని,
పరిమళప్రగాఢమగు భామపాన్పునందు,

వేదబుధస్తుత్యమగు యజ్ఞవేదిమీఁద
నెలమి—నాదుకౌమారమే నిలిపికొంటి. ౫

ఆటలాడితి వెన్నెల యలలపోల్కి,
పాటలను బాడితిని సెలయేటిపగిది,
సంకెలలు కాళ్ళయందెల చాయఁగొంటి,
అన్నిటను—బాల్యలీలలే యనుభవించి. ౬

పాటలు తలాడఁగాఁగొని పవ్వళించి,
పాటలను జెలికత్తెలభాతిఁ బిలిచి,
పాటలే జీవయాత్రకుఁ బథముఁజూప
వచ్చితిని, యంపకమ్ములపాటతోడ. ౭

ఇంతకన్నను నోము లే నితర మెఱుఁగ,
ఈశ్వరుఁ డనుగ్రహించె నాకీ భవంబు.
నవ్వుచును బుట్టి, నవ్వుచు నవక మొందె,
నవ్వుచును బోదు—నిదియె నానవ్యలీల. ౮

పాంథుఁడు.

మధుప! యేటికీ చంచలపథముఁ గొంటి
ఒక్కపువ్వునకుఁ బెట్టెదు ‘చక్కిలింత’
లొక్కపువ్వునఁ బానీయముఁ గ్రుక్కఁగొందు
ఒక్కపూవును గీతితో నుత్సవింతు. ౯

అంతులేనియాకసమునఁ గొంతసేపు,
కుటిలపవనవీచికలందుఁ గొంతసేపు,

కువలయాక్షుల రేఖలఁ గొంత సేపు,
త్రుళ్లిపడుచుఁ దిరిగెదు మత్తునివిధాన. ౧౦

## తుమ్మెద.

చంచలుఁడనౌదు నవనికిఁ జలనమొసఁగ,
విరహినగుదు సుకృతులకు వేడిదార్ప,
మత్తుడనగుదు జతలకు మత్తువెట్ట,
లేదులే దమృతం బిందు లేశమయిన. ౧౧

ఒక్కపువుపొంత నాడుదు, నొక్కపూవు
పజ్జఁబాడుదు, నొకపూవుసెజ్జమీఁద
శిశువువలె నిదురింతు నీ చిత్రదశల
చక్కదనములు లేక నా జన్మమేల? ౧౨

చిత్తచాంచల్యమన్నను సిగ్గులేదు
మతిభ్రమణమనినను నవమానపడను,
నన్ను నాపూలనెడఁదీసి భిన్నభిన్న
మార్గముల కీడ్వకున్న నమస్కరింతు. ౧౩

తారలన్నను, మణులన్న, తనయులన్న
పులుఁగులన్న, గీతములన్న, పూవులన్న
నామవాచక భేదముల్ నాకుమాత్ర
మన్నియును బూవులేయగు నార్ద్రదృష్టి. ౧౪

పూలకొలకయిపుట్టితి, పూలలోని
తీయతేనెను దీయుచుఁ దిరుగువాఁడ,

నెపుడు నాడుచుఁ బాడుచు నిదియె—నిజము,
భ్రమయొ; యున్మాదమో; కైపొ; వలపొ; సొలపొ! ౧౫

ఈమధువ్రతమును తుదకెల్లజనిని
వదలుదును తేనె పెరలతోఁ బాటు పృథివిఁ
విడవ నరయుఁడు చంచలహృదయచంచ
రీకగీతిసంగ్రహమును ప్రీతితోడ. ౧౬

ప్రేమచేఁ జెమ్మగిల్లిన హృదయరాగ
ములను నడిపింప కాల్వ లెందులకుఁ ద్రవ్వ?
నడువనిమ్ము నచ్చినభంగి నాయపులాలయు
వాలకముతో నెడాపెడ వాఁకలట్లు. ౧౭

---

# గీతాం దేహి

౧

## కన్యా మీరాబాయి.

ఇంత తపించెద ♦ వేమిటి కింతీ!
కాంతి విరహమున ♦ కగ్గి కృశింప
వలపులువాడిన ♦ ఫలమేమిగలదు
వాసనపోయిన ♦ ప్రసవము లేలం

ప్రేయసివని నడి ♦ రేయి నేతెంచి
వాకిట నిలచినఁ ♦ బలుకకపోతి!

సందెకడల నిండు ♦ సందెడు కురులు
దువ్వుకొనుచు నున్న ♦ నువ్వు సొగసు
చూచిచూచి సకియా! ♦ సోలినమనసు
ఆపఁజాలక విర ♦ హంబున వెడలి.

మెల్లమెల్లన నును ♦ పిల్లనగ్రోవి
వాయించినాను నీ ♦ వాకిలిముందు
చూడవైతివి నను ♦ సుందరి యపుడు
కడగన్నుల రాగ ♦ కళికలు గురియ.

చెదరిన పయ్యెద ♦ చెంగులు గనక
చెమరించు చెక్కుల ♦ చేష్టలు గనక
ఉయ్యాల లూచెడి ♦ యుత్తమవేళ
శయ్యలు సవరించు ♦ తియ్యనివేళ.

నీహృదయము కరు ♦ ణించునో యనుచు
నీ రాగములు రవ ♦ ళించునో యనుచు
అలత "గీతాందేహి" ♦ యని పాడినాఁడ
"ధన్య మీరా"యని ♦ తలపించినాఁడ.

నాగర * గురుచర ♦ ణంబుల మఱఁగి
లోకాపవాద వి ♦ లోలత కడలి
ననుజూడ లజ్జించి ♦ తనువమగాత్రి!
ననుఁగూడఁగ నను ♦ మానము పడితి.

౨

## దా సీ క్షే మ.

సాధింపులేలోయి ♦ సావాసకాఁడ!
ఈదీనురాలితో ♦ నేమి వాదాడ
నీరూపు రేకల ♦ నెమ్మది వలచి
ఎన్ని వెన్నెలరేల ♦ నీడ్చితి వగల.

మబ్బులు గ్రమ్మిన ♦ మాపులయందు
పులుగులు పాడిన ♦ తొలిజాములను
నీనీడలే భ్రమ ♦ లోన నీక్షించి
నీయడుగులజాడ ♦ నే యాలకించి.

నడిరేయి యనకయె ♦ నకనక పడుచు
పడకటింటితలుపుల్ ♦ ఘట్టన తెఱచి

* నాగరుఁడను తాపసి మీరాబాయి గురువు

తుళ్ళుచు నటునిటు ♦ త్రోవలు సూచి
యెడియాసపాలయి ♦ యారడి కడలి.

అందెలు మ్రోగునో ♦ యని జంకిజంకి
కుచ్చెళ్ళ పెళపెళ ♦ కను క్రుంగి క్రుంగి
సిగ్గున మ్రగ్గుచు ♦ జింతఁ గుములుచు
ఎన్నెన్ని వారలు ♦ చిన్నవోయితిని.

మీరాబాయి, క్షేమ—వీరు ఉత్తర హిందూస్థానపు భక్తురాండ్రు. వీరు పాడిన గీతములు భక్తిపరవశములుగ గానము చేయబడుచున్నవి. ఈపై రెండుపాటలును హిందీపదములకు యథానువాదములు.

మీరాబాయి

నీతిమాలిన దని ♦ నిందించెదరు
జాతిజాటిన దని ♦ శాసించెదరు,
సిగ్గువీడిన దని ♦ చిన్నపూటాడి
పరవశురాలని ♦ పాపముల్ పలికి,
వీధులఁ బోవఁగ ♦ వ్రేలెత్తి చూపి
నొవ్వఁజేసిరి నా ♦ మవ్వపు మనసు
విసపు గిన్నియు నా ♦ పెదవిని జేర్చె!
కసిదీర్పుము “నా ♦ గర” గురుమాళీ!

మదవతుల మోములను చంద ♦ మామ సొబగు
అందెరవళుల నందంపు ♦ హంసపలుకు
కెంపెదవుల బంధూక ర ♦ క్తిమయును విడచి
సుభగశారదరమ యెందొ ♦ సురిగిపోవు.

శరదృతువు.

# ప్రవాసరాధిక

చ. పడలు పయోదమాలికల ◆ శ్యామలమయ్యె దమాలపంక్తులన్
కొదమ వనమ్ము చీకటుల ◆ కున్ నెలవయ్యెఁ, గుమారభీరుఁడీ
యెడ సుతుఁ డిల్లుఁ జేర్పు మని ◆ యానెడి నందని దేశ మూలకిం
చి దెసలు సూచు కుంజనిల ◆ స్నేహతపస్విని గాథ యొంటిమై.

మ. కడలం గాల్జడ నేగు త్రోవపుల సై ◆ గల్ గానఁగా రావు, చే
సెడు పాలిండ్లను చుల్ చుకుల్ గొలుపగో ◆ బృందమ్ము పో లేమ, పెం
పుడు తే స్త్రైసఁ గదంబకుంజముల దా ◆ పుం జేర విసంజరా
యిడి ఏకీముఖ ముంచు నెం దలసితో ◆ యీ! ముగ్ధగోపాలకా

గీ. చెదరివిరిసిన యూఁబెట్ట్యు ◆ కదుపులెల్ల
మందఁ గొనఁగ నాకర్షించు ◆ సుందరాను
రాగ రాగగీతికలైన ◆ రావు కృష్ణ!
యెంతచెవియొగ్గివినిన నీ ◆ ప్రాంతమందు.

ఉ. పచ్చనియాకుజొంపముల ◆ పైఁబడు నందపుసందెవన్నియల్
విచ్చినసీసిగన్ ప్రతిఫ ◆ లించిన మించులునేని దోఁప వీ
ముచ్చటలైనతోఁపున వి ◆ ముగ్ధుఁడ! దట్టపు చెట్లనీడలం
జొచ్చితొ? యుల్లికొన్నసొగ ◆ సుంబొదలంగనుచాటులైతివో!

చ. పొనపొనబూలపిండికణ ◆ ముల్ కణముల్ దొరలంగప్రాతమో
చిన మొలదీవయిండ్లకడఁ ◆ జిక్కని నీ చరణాంక రేఖికల్

గనఁబడ, వార్ద్ర దర్భలు స ♦ గమ్ము సగమ్ము గ్రసించు చావలన్
జనిన కురంగపుత్రికలు ♦ సైతము చూపవు నీదుజాడలన్.

ఉ. పాదములొత్తుకో సిసుకః ♦ వాగుల రేవుల కాలఁ ద్రిప్పి యా
యాదరులం బ్రదోషసమ ♦ యా ప్రియ రాగములాలపించు వే
ణూదయభాగ్యమొందఁగ ♦ నోయి? కుమారయశస్వి! పల్లవ
స్వేదము లైక అంగిన స ♦ సిన్ వెలయింపవు హో వనస్పతుల్.

౨౦

# సఖీసంవరణం

(రవీంద్రమహాకవి పదావళినుండి తెనిగింపఁబడినది)

తనింతలె నాడు ♦ కాంతుని వగలు
సెగలయి నాయెద ♦ తెగ దహియించు
కనికర మెఱుఁగఁడె ♦ కపట నాటకుఁడె
ఆడుదాని రహస్య ♦ మారయు లేడె

అబలల కతిథిగా ♦ నరుదెంచు ప్రియుడు
సందెలు గ్రుంకక ♦ ముందేల రాఁడో?
చీరగట్టక మొయి ♦ సింగారములు
సవరింపక పూల ♦ సరులు ముడువక
ప్రాలుమాలికతోఁ ♦ బవళించియుండ
బింబిర వచ్చునె ♦ ప్రియవల్లభుఁడు
వీమని వలదంచు ♦ నా మోహానుని
కాదని పల్లెత్తి ♦ వాదాడలేనె;

దినమంతయు తటే ♦ తీపితోఁగడపి
సందెలఁ బిలుచుచు ♦ సఖులను బంపి;
నగలు పెట్టుకొని యుం ♦ దమ్ములు దిద్ది
సన్నపావడ సొగ ♦ సారగఁ గట్టి
కర్పూరపు దీపి ♦ కలు వెలిగించి
పరిమళములు చిమ్ము ♦ పాన్పు లమర్చి

పన్నీరొలికెడి ♦ పందిలిచాయ
రాయంచలాడు స ♦ రస్సుల కెలన

వీణాతంతుల నాల ♦ పించుచుఁ గొంత
వేణుగీతల వల ♦ పించుచుఁ గొంత
తనకోసము విరాళి ♦ తాళఁగలేక
ప్రణయవేగము మది ♦ భరియింపలేక
చెలికనంబున ♦ వేచిననాఁడు
నాచాయ రాఁడేమి ♦ నా నాయకుఁడు
నన్నుజూచుచు పద ♦ సంబటు త్రిప్పి
తొలఁగిపోవును "చీక ♦ టోడే" చెలియా!
సైపఁజాలక తమి ♦ దీపము దీసి
శయనింపఁబోయెడు ♦ సమయమునందు
చోటిమ్మని సోలఁ ♦ చును వచ్చె సఖిరో!
లేదని పల్లెత్త ♦ లేకపుడైన
వాకిటి పొంతె నా ♦ వల్లభుఁడుండ
చూచి ఓపగలేదె ♦ సుదతి నామనసు.

* * *

తోడివారలు నేను ♦ త్రుళ్లుచునుండ
పెడత్రోవల తాను ♦ నడుచునె ప్రియుఁడు
వంచిన మొగమెత్తి ♦ కాంచఁడె యొరుల!
పరితాప మించుక ♦ పలుకఁడె హితుఁడు.
నాథుని చేష్టల ♦ నామదిఁజూచి
ఆనందమే మిథ్య ♦ యని తలపోతు.

ఒక్కొకమాఱు వి ♦ యోగపు వగల
హృదయము మింతింతలై ♦ చెదరి తపింప;
తీయని ప్రేమకుఁ ♦ దోయిలిఁబట్టి
ఆసపెట్టిన యుడి ♦ యాసకు మ్రొక్కి;

"అబలల హృదయము ♦ లధివసియించి
పరిపాలించు నో ♦ ప్రణయతపస్వి!
పరులఁ క్షోభించుట ♦ పాపము సుమ్మి!
అంతకన్నను కష్ట ♦ మవనిని లేదు.

జగముల నేలెడి ♦ సర్వమయుఁడవు
సొగసులఁ గరగెడి ♦ సుందరాంగుఁడవు
ఆనందసాగర ♦ మం దందమయిన
గడుసుబంగరు నావ ♦ నడుపఁగలేవె?
అన్నెముపున్నెము ♦ నారయలేని
ఈయబలల భ్రమి ♦ యింపగ నేల?
నీవునీవని లాల ♦ నీయపుగతుల
నమ్మువారిని వగ ♦ కమ్మఁగ నేల?
ఈయాడుంబుట్టు ♦ విఁక నాకుఁ జాలు
పూలదండఁగ నను ♦ బుట్టింపవోయి!
తమ్మిపూవుగ నను ♦ దయజూడవోయి!
కనకచేలముగ నన్ను ♦ గరుణింపవోయి!"

అని తలపోసెడి ♦ యర్ధరాత్రముల
విసివి వేసారిన ♦ విసమపు నిశల

ప్రాణమ్ముపైఁ గాంక్ష ♦ వదలినవేళ,
ప్రేమపైన విరక్తి ♦ ప్రాపినయెడల,
కిలకిల నవ్వుచు ♦ కేళీనిరతి
నందగాఁడై చెలువ ♦ చిందెడు వగల
ననుడాయఁగవచ్చి ♦ నానిద్ర లేపి
నను పరవశఁ జేయు ♦ నానాగతులు;
తహతహఁదార్చు వి ♦ రహబాధలెల్ల
అప్పు డసత్యము ♦ లని యెంచికొందు.

* * *

ఎన్నితిప్పలు పెట్టి ♦ యెంత వేచినను
ఎడబాయఁజాల దీ ♦ హృదయం బతని
పలుభవముల యందు ♦ పలు వేసములను
ననుగరగించిన ♦ నాయకుఁ డతఁడై,
అభిమాన మెడలిన ♦ నవమానమయిన,
అఖిలలోకమ్ములు ♦ నాడిపోసినను
నాథునిపై నిల్చి ♦ నగ్నమ్మయిన
నాయనురాగము ♦ మాయదె చెలియా!

* * *

# మే ఘ ము

శా. ఆకాశంబున జేటు కాడె సొగసై ♦ యాషాఢయోషాసితం
బాకీర్ణాలకజాలకంబులన పా ♦ యల్ పాయుత్రై మేఘముల్,
రాకాచంద్రవిలాసముల్ ముసుఁగువా ♦ అన్ నైల్యమాల్యంబులై
ప్రాకెన్ జీకటిచెట్లసోయగపుప్రా ♦ కంగుల్ దిశాంతమ్ములన్.

సీ. చినుకుచినుకునకుఁ జే ♦ లిన చిన్ని రేకుల
తోడ పద్మంబు ల ♦ ల్లాడఁ దొడఁగ
ధారధారకు మూపు ♦ తెగిలిన చిగురుల
తోడ కొమ్మలు సొంపు ♦ లొడఁగడఁగ
జల్లుజల్లునకుఁ దృ ♦ ష్ణలు సళ్ళు తీయుచున్న
తోడ చాతకము ల ♦ త్త్రాసపాగ
ఉరుముఉరుమునకు నం ♦ కురమైన మొలకల
తోడ వేఁకువులు తూ ♦ గాడనయ్యె
గీ. ఖేదమును మోద మవనికి ♦ గీలుకొలిపి
ప్రౌఢవయి నటియింతు వా ♦ షాఢలక్ష్మి!
పల్కలేక ప్రాల్మాలు నా ♦ నాల్కగూడ
క్రొత్త చక్కిలిగింతల ♦ గుస్తరింప.

ఉ. ఎండిన బీళ్ళయందు సుద ♦ యించిన పచ్చిక కండ్లపండువై
యుండఁగ చూడియాలుతల ♦ లూపుచుఁ బోయెడి, క్రొత్తనీటిచే
నిండెఁ దటాకగర్భములు, ♦ నిష్కుటముల్ కదుశ్యామలంబులై
మెండుకొనెన్ వనిన్, మొగిలు మేసెఁ బ్రభాతములందు గొండలన్.

శా. నీడల్ గట్టఁగ భూమియందు, చదలన్ ♦ వ్రేలాడు కాదంబినీ
చూడాకృష్ణకలాపగుచ్ఛములపైఁ ♦ జూడ్కుల్ కటాక్షించి, లీ
లాడోలాసుఖలాలసీయరతి సో ♦ లన్ సాగ నృత్యోత్సవ
క్రీడోన్మాదములై మయూరములు సా ♦ రెన్ పింఛముల్విప్పుచున్

గీ. కడలిమూలలనుండి పి ♦ క్కటిల లేచి
బొబ్బరిల్లుచు మబ్బులు ♦ పోవసాగె,
గుబ్బెతలు చిత్తచపలత ♦ గుబ్బటిల్ల
చల్లని మిథఃకలాపముల్ ♦ చదువుకొనుచు.

# ఎవరు ?

## I

ఆఱుచున్న కలంకారిచీర చెఱఁగు
లనఁగ నాశాముఖంబుల నందగించె
భాద్రపదనీలనీరదపంక్తు లపుడు
వ్రాలుచుండె నభోమణి వాడుకళల.

తామ్రవర్ణ ప్రవాహంబు దరులుదాటి
వఱదఁబెట్టినయట్లు చూపట్టె సంధ్య
మఱలి చనుచుండెఁ బసులు మార్గలక్ష్మి
యాటలాడుచువలచు నొయ్యారినడల.

కృష్ణయొడ్డున నేకాంతకేళిఁగోరి
కూరుచుంటిని యొకచోటఁ, గొండనీడ
లొలయఁగఁ గుమారకోమలమలయపవన
మల్లనల్లనఁ గెరలి యుయ్యాలలూఁగ.

ఎఱుపువిఱుగదయ్యె నేటిసీల, నొకింత
మునిఁగియుండె తెల్లుపూలపడక,
దరులనలుపు మిగుల దర్శనీయమ్ముగ
నచ్చటచటఁ గానవచ్చుచుండె.

కృష్ణవేణియందెలమ్రోత యింపువోలి
లాలిత తరంగ భంగి సల్లాపసరణి
శ్రవణలాలనమొనరించె, పరిసరమున
వేణువు లనుశ్రుతుల మురిపెములఁగొలుప.

నిండికొన్న సంధ్యారామణీయకంబు,
పొంగిపొరలు స్రవంతీతరంగశోభ,
యొండొరుల ముద్దులాడుచు నుల్లసిల్లె
లసదపూర్వప్రణయులగ్నలాలనమున.

ఇంతలోన రక్తిమ కృశియించిపోయె,
చీకటిజడల్ ముడుల్ విచ్చి చిందులాడెఁ
గాని విశ్రాంతిఁగనలేదు కర్ణమోహ
లలితమైన వీచీవేణుమిళితగీతి.

పొదలయందుండొ కనరాక పూర్వపరిస
రమునఁ ద్రోవరులనులాగు సుమసుమంట్లు,
కటిక చీకటిలోపలఁ గానరాక
పాడుచుండిరి గంధర్వభామలెవరొ.

హాహా! రనుచు ఘోషిలెడి యేటిఁ బాఱఁజూడ
చూపుదగులవు పాలయిసుక పడకలు
గాని, తెల్లుపూఁబొన్నులుగాని, మునుఁగ
నట్టి గట్టుల నలుపుచిప్పాములుగాని.

చాకిరేవునఁ గాలెడు శవముకండు
మినుకులాడు దీపముతోడఁ జనుచునున్న
నావ యొకటిమాత్రము దోఁచె నాకుముందు
హృదయ మేదోకలస్ఫూర్తి ముదితమయ్యె.

అపుడు చప్పుడుగాకుండ నడుగులిడుచు
నెవరొ నడయాడు సడిసన్నలేగుదెంచె

తోఁకి యూలసాలసములయి తోఁచు నూర్పు
తెమ్మెరలఁబట్టి వలఁగొనెఁ గమ్మదనము.

స్ఫుటముగాఁ గానరాని యాసొగసురూపు
ఎటుచనుచునున్న యనుమానమెత్తినాఁడ
తదభిముఖుఁడఁగా నూరించె నదియు నన్ను
సంవృతంబైన కవి కావ్యశైలి వోలె.

‘ఎవ్వరీ చిమ్మచీఁకటి నేకతమునఁ
బోవువా’ రని యడిగితి ముందు నేను
ఎడతెగని వేణుగానమం దడఁగెఁ గొంత
నాదుకంఠస్వరంబు విన్నాణముగను.

ప్రకృతిసాక్షిగఁ బల్కెత్తి పలుకలేదు
తన యుదంత మావంతేని చనువుపెనఁగ
పరిచయము లేనివారల వరుసలేడ
వలపు వాడల ననియైనఁ దెలుపలేదు.

మేలిపూఁదండయొకటి నామెడనువైచెఁ
జుట్టుచెంగావిచీర యంచులుబిగించి
పిరుఁదు లసియాడఁగట్టిన వెలదియోర్తు
భ్రాంతిమానసవీచికల్ అంపిలంగ.

మగువహస్తమ్ముతోఁ దనమస్తకమును
నాభుజస్కంధమందు నానఁగఁ దవిల్చి,

చేరెడేసికన్నులనిండ ధారగట్టి
విడిచె నశ్రులు పయ్యెద తడియుచుండ.

పద్మముఖినోటి తాంబూల పరిమళంబు
తరుణమగుపాణి మంచిగందంపుఁబూఁత
ఫాలతలినున్న కస్తూరివాసనలును
నాదుహృదయ మాకర్షింపలేదు మొదల.

సగముతడిసినపైటయు, సగము వ్రాలి
యున్న కనురెప్పలను, సగ ముడుకురక్తి
మనసు సగము, సిగ్గు సగముఁ బెనఁగులాడు
నాయుమ యవస్థలే సగమాయె నాకు.

వింతపై వింత మంచుగప్పినవితాన
ననుజెనకి యాక్రమించెఁ గృష్ణాతటాన,
అకట! యేటియానంద భిక్షాటనంబో!
మోహానములైన సంకేతభూములందు.

ముదితపెదవి నిగారింప ముత్యమంత
మాటలాడనికొఱంత యారాటపెట్టి
పైటదడుపు కన్నీళ్లతోఁ బాటు నాదు
మనసుఁదడిపె ననేకభావనలు నపుడు.

కాంక్షలే నిన్ను విడచెనో కలికి! లేక
నీవె కాంక్షల విడనాడినావొ దెలుపు;

మానిశీథతారలతోడు! కృష్ణతోడు!
చెడ్డయెట్టున్న దిఁక మీఁద జెప్ప వేని;

అనుచు దూరమునకు వినవచ్చి వినఁగాని
యెలుఁగుఁ బెట్టి యామెఁ బలుకరించి
యూరకుంటినంత, నొకకొంత సేపటి
కబల యిట్టులనియె నమృతవాణి!

II

ఓర్వలేనివారెవ్వరో యొకరినొకరు
పోల్చుకొనకుండఁ గ్రిందకు వాల్చినారు
నీకు నాకును నడుమ నీ నీలితెరలు
సెజ్జపయి ప్రణయులమధ్య లజ్జలాగు

ఎవతెవనుచు నన్నడిగితి వీవు ముందు?
ఎవఁడవని నిన్ను నడుగరాదేల యిపుడు?
నందియమ్మందితోటు నాయందె రవళి?
ఏల నీవాలకము సంశయింపరాదు?

ఎవతెనని స్పష్టముగ వచియింపఁగలనొ?
అనువుగాఁగన్నవారింటి యాడుఁబడుచు
నీడుగాఁ గొన్నవారింటి తోడికోడ
లిని, గ్రహింపు మిందెవతెనో! మనసులోన.

ఒకనికిఁ గుమారితను, మఱియొకని కాలి
నింక నొకనికి తల్లిని యిందులోన

నెవ్వరితనో? భావింపుము హృదయమందు
వాలివయసులు జ్ఞానసంభవము లేని?

నన్నుగని పారవైచి ప్రాణములువిడచె
నరఁటిచందాన నాయమ్మ, యప్పుడాది
పెంచి రెండుచేతులంబెట్టి పిన్ని మొదలు
గాఁగ నా ప్రజనంబులు కాంక్షతోడ.

వెన్నతోడ వండిన ధవళాన్నములను
ఎండ బడి భుజ్జించుటే యెఱుఁగ నెపుడు;
పూఁతెసలుగుల తలయంట్లు బోసికొనక
శుక్రవార ముఖమ్మునే చూడలేదు.

ఆకుమఱుఁగు పుష్పముపోల్కి సంపముగను
నన్ను బెంచుచునుండె, నైనను మదీయ
తరుణసౌందర్యరేఖలే యిఱుగుపొఱుగు
ఆడిపోతల కాకరమాయె నోయి!

చెపుదుఁ జెప్పెను నాకొక సాటియింటి
చిన్నవాఁడు నేనపుడు పుష్పించుభాతి,
వలపడిరి గొంతవఱకుని యాస్వాదయంపు
పాటవమును నలంకారపరిచయమును.

అందమయిన పద్యంబుల నల్లునతఁడు
నునుపుఁబోగుల పట్టు నేసిన విధాన

పాడఁగలఁడు తియ్యని యొప్పుపదముల నెల్ల
సందెలందుఁ గల కల కషాయఫణితి.

పాడుచుండు నే నాతఁడు పాడినట్లు,
చదువుచుండు నే నాతఁడు చదివినట్లు,
ఇరువురముఁ గూడి యొక్కప్డు డేకకంఠ
సరణిమై నాలపించు ముచ్చటలుగలవు!

తేటలారెడు శుక్ల చంద్రికలమూఁద్రి
మా వయసుతోడఁ జెలిమియుఁ దీవలెత్తె,
యూరివారల దృష్టులు గోరగింప
నాల్క లపవాదరచనలఁ జిల్కరింప.

కొమ్మకొన నందగించిన క్రొత్తపువ్వు
ఎంతటెందఱి కెన్నెన్ని చందములను
భిన్నభిన్నాశయములు మొల్పించునవ్వుర!
ఐక్యగతియె ద్వైతాద్వైత మైనరీతి.

కావ్యకలలసింగారించు కవులమనసు
నళిమధువుఁబోలె నాసింతు మనవరతము
నవరససుధాకణాస్వాదనమును మరగి
తనివియే యెఱుంగము స్తనంధయములట్లు.

చదివినకొలంది నాత్మల నుదయమయ్యె
భావములు స్వాతిముత్యాలకోవలటుల

బాల్య సంలగ్నమైన ప్రపంచరక్తి
పాలువిఱిగినగతియయ్యె బడుచువాఁడ!

III

పగలురే లిట్లు దివ మొకయుగముగాఁగఁ
గడుచుచుండఁ గొండొక ప్రొద్దుపొడుపు వేళ
బిచ్చమునకయి బైరాగిపిల్లయొకతె
వచ్చెఁ బాడుచు గోపికల్ మచ్చరింప.

మాసిన మొగాన చెక్కిళ్లమవ్వ మొలయ,
పచ్చతంగేటి పూరేకువంటి మేని
పసిమి మురికిపేలికలలో వాడుచుండె;
ధూళిమునిఁగిన బంగారుతునుకఁబోలె.

ముదిత యింతంతవాల్గనుల్ బెదరిబెదరి
యెంతవరకుఁ గటాక్షించె నంతవరకు
నల్లకలువపూవులతోరణములు నిండె
పెండ్లివాకిండ్ల చందాన వింతభంగి.

అబల యెలుగులుదీసిన యమృతసరసి
సరణిఁ గలకంఠ మెత్తి మూర్ఛనలునిఁగిడె,
నెన్నివిసరులు విసరె నాకన్నెపాట
నన్నివిసరులఁ బారవశ్యములె గురిసె.

పూరిగుడిసెముందట దేవపారిజాత
సాల మతిపరిమళములు జల్లుకరణి,

ఎక్కఁడఘటిల్లెనో యెల్లచక్కఁదనము
లా దరిద్రకుమారి మోహనపువాణి.

కడుపునిండఁ గమ్మని యన్నకబళములకు
నోచుకొనని యాకన్నెకే నోములిచ్చె,
రాలుగరఁగించు గంధర్వలాలనమ్ము
జన్మవాసన లెంత నైజములో జగతి.

మలినవసనమ్ముఁగట్టిన మలిన తనువు,
మలిన భిక్షాన్నములుఁదిన్న మలినవాణి,
నెట్టు లాసించె నౌరౌర! యిఁవుగులకు
అఖిల కిన్నరీమర్దళ మయిన గీతి.

తీవ లెగలాగి దిగలాగి తీవరించు
వైణికులకుఁ జిరంతనాభ్యాసపటిమ
స్వరము లనుప్రస్తరించెడు పాటకులకు
అమృతసదృశమ్మయిన గీతి యబ్బదేమొ !

మొగము నవనీతమృదులమై మొగయుచెలికి
మనసు నవనీత మయియుండ దనుటనిజమొ!
వనలతలకును నుద్యానవనలతలకు
భేద మరసినకవి యెంత వేత్తయగునో!

గాత్రమెత్తి యా బైరాగి కన్నె యట్లు
పాడుచుండెను, వాకిండ్లవాడలెల్ల

చిత్తరువులతోఁ రాణించు చెలువుదోఁచె
ఎచటివా రచ్చటనె చలియింపకుండ.

వీధి వీధులఁ బొరలె నా బిడ విలాప
రాగలాలిత గానతరంగ భరము
తెలి తమలపాకు తీవ పాదులకుఁ బోలు
ధవళజలకుల్య భాతి నార్ద్రంపుగతుల.

ఆమె పాడిన పాటల నాలకించి
అందుముకుళించియున్న భావార్థమెంచి
ఒకవిధంబైన యున్మాదచకితదశల
కగ్గమైతి మే మిరుపుర మద్భుతముఁగ.

IV పాట.

పున్నమజాబిలి! ఓభామా!
పూచినసుఖరాత్రి నోభామా!
నెవ్వగతారలు! ఓభామా!
నిదురఁబోవనివేళ నోభామా!

పవనునిలాలన కోభామా!
పువులువేచెడి సందె నోభామా!
మొగలిపూరేకులు ఓభామా!
మొగములెత్తెడివేళ నోభామా!

నీమీఁద మోహము నో భామా!
    నిలిపి యాపఁగలేక ఓ భామా!
వెన్నెలలో తెంచు ఓ భామా!
    నన్ను త్రోవలుబట్టి యో భామా!

తీయనిగీతము లో భామా!
    తీసిన తెన్నుల నో భామా!
సొగసుపేర్చుచుప్రదీప మో భామా!
    చూపినజాడల నో భామా!

భావోత్తరీయము నో భామా!
    పఱచిచేసినదారి నో భామా!
ఎవరునుగనకుండ నో భామా!
    యేకాకినై లేచి యో భామా!

కాళ్ళునొప్పులుఁబుట్ట నో భామా!
    కడువడివచ్చితి నో భామా!
నీమేలిపడకిల్లు ఓ భామా!
    ప్రేమతో వెదకితి నో భామా!

వేసినవాకిండ్లు ఓ భామా!
    విడఁగఁదట్టితి నో భామా!
సుఖశయనంబున నో భామా!
    సోలిన సుప్తిని నో భామా!

కాటుకరెప్పలు ఓభామా!
కబళింపనీవుంటి వో భామా!
మీటినకిన్నెర ఓభామా!
పాటనాపఁగలేమ ఓభామా!

ఏబంగరుకల లో భామా!
నీవుంటివో యప్పుడో భామా!
కనురెప్పలైనను ఓభామా!
కదలలేదే యప్పుడో భామా!

బొటనవ్రేలయినను ఓభామా!
చిటుకనలేదప్పుడో భామా!
ఆపరవశదశ లో భామా!
యెదలింపరాదని యో భామా!

అనుగుకదలకుండ నో భామా!
ఆవలవచ్చితి నో భామా!
నీప్రేమయారాట మో భామా!
నీకొప్పగించితి నో భామా!

సందెరంగులబూయు నో భామా!
యందపువాకిండ్ల నో భామా!
స్వరమధుధారలు ఓభామా!
జల్లులాఆనిచోట నో భామా!

ఆనందసూత్రము లో భామా!
అల్లు తెల్లని పైట నో భామా!
నా యాటపట్టునకె యో భామా!
ననుపున్న రమ్మంట కో భామా!

V

గీ. అతఁడు వలచిన ప్రేయసి యనన్య యనుచు
నేను వలచిన వన్నెలాడితఁ డనుచు
వేఱువేఱైతి మంతట, చారుజలద
గర్భమును వదలిన జంటకణములట్లు॥

గీ. ప్రేమపుష్పమ్ముపైఁ గాంక్షఁ బెట్టి మనసు
లుత్కటమ్మగు విరహాన నుడికి కమలఁ
జిలిపోతిమి క్రోవలఁ జిరవిలీన
మధురమైత్రి శరన్మేఘమాలగాఁగ॥

గీ. అందమైనచందములఁ బ్రియమ్ములయిన
యాటపాటల భక్తిలీలానురతుల,
ప్రియుని సుఖశోభనమ్ముఁ గోరితిని నేను
సరససుమములఁ బ్రియుఁ బొందు చైత్రిచాయం.

గీ. కర్కశములగు నియతులఁ గష్టమయిన
జపతపంబుల, నిష్ఠాప్రచారగతుల,
ప్రియసమాగమపుణ్య మర్థించె నతఁడు
భీష్మతపన రోహిణిఁ బొందు గ్రీష్మనట్లు.

గీ. ప్రొద్దుపొడుపులఁ గప్పని పూలజతల,
సందెవేళలఁ జల్లని చందనముల
నిశల మధురవీణాలాలనీయరుచుల
నదిమొదల్ ప్రియుఁ గాంక్షించి వెదకుచుంటి.

గీ. పైరదిరిగి కళ్యాణపు పాటఁబాడు
పచ్చివాశిని బతిమాలి భంగపడితి,
"ముందుముం"దని వినఁబడ్డ మోహనోక్తి
సూత్రములులాగినట్టు లంచులను నడచి.

గీ. సంకెలలుత్రెంచి పోదుఁ బూసంకెలలను
బ్రియుని బంధింపవలెనంచు పిన్నవాఁడ !
నాకు సహకారివగుచు నీనావ నిచ్చి
కృష్ణ దాటింపు, మవల సుఖింపనగును.

గీ. నావ నడియేట నర్తించె నటివిధాన,
నిష్క్రమించిరి పాత్రల నియతివారు,
అలలచేతఁ బాడించెఁ బాటలను బ్రకృతి
యపుడు నిమ్నకు నీరెత్తి నట్టులుండె.

# కోయిల

ప్రమదరసాలసోదయతరంగములన్ దిగిలించి, పారవ
శ్యమున నుయ్యాలలూపెద వయారె! జగంబులఁ జేతన ప్రపం
చములు బహిరంతరస్ఖలనసంగతి నూని ప్రశాంతమయ్యె, నే
త్రములకుఁగానరావు మధురంబుగఁ బాడెద వెందొ! కోయిలా!

గీ. శాంతిసాగరమగ్నమౌ జగతియందుఁ
దావకీన సరసఘోషయే వినంబ
డెను, నడికిఱేయిగుజ్జు కారడవి కెలన
వినుచు నెలసోన బిలబిలధ్వనులఁబోలి.

గీ. మాడు సుకృతంబువలన నీ మధురసూక్తు
లింత వినఁబడు కాక దవ్వింతయున్న
నిస్తరంగానిలాబ్ధి సంధించి యణఁగి
పోక, పఱతెంచుటెట్లు నీపోక లిటకు.

గీ. చదలనుండి చల్లనగు తుషారకణము
లురులునట్టుల హాయిగే కురియు నీదు
కలకల కషాయమాధురీ విలసన లలి
తపద జీవనంబయిన గీతంబునందు.

చం. పిలపిలమంచుమంచుగురిపించెడి వేగునలేచి చిన్ని గం [మం
టలు మెడలందు ఘల్లని స్ఫుటంబుగ మ్రోయఁగ మేయుగొఱ్ఱె
దల నరికాచు గొల్లనియుదారపు టీలలలోఁ బ్రతిధ్వనుల్
మొలవఁగఁ జేసి మైమఱపు ముంపులముంచెదు నీదుపాటలన్.

గీ. కిన్నెర లోయార మదరఁ బల్కించు మించు
బోణులదె యపస్మారని ద్రాణులగుచుఁ
బలుకు బడియింపు, సన్నంపు తెలుఁగుకళుకు
మృదు లతాగతి మెఱుఁగ కానుదురు మూర్ఛ.

చం. ధవలచిరత్నరత్న రచితంబగు సౌధము నగ్రముందుఁ బూ
నవకపు సెజ్జపై వలపునన్ దన వీణియ మేలగించి, మో
హావశముఁగాఁ బ్రపంచమును నాకుం వెట్టు నోయారి వోలె నీ
భువనములెల్ల నాదమయముం బొనరించెద వోర! కోయిలా!

గీ. పొరలు పగులని బిగువు పూవిరులసరణి
బాలభాషలపగిది నవ్యక్త మాధు
రీధురీణసారళ్య సంప్రాణభరము
గ్రుమ్మరించెదు నీగీతి కోకిలంబ!

చం. రతనపుముక్కలట్లు రుచిరంబగు పల్కులఁ బొందచంద మం
చితముగ నేర్చికూర్చి విరచించెదు నీమృదుగీతి, నింతయున్
యాతనవుఁ బాటవంబును బయల్పడ నీవు పికంబ, నీదు గు
బ్బెతనయాగారపుంగయిత విశ్వము మూర్ఛిల జేయు టబ్రమే!

చం. చినుకులు చిన్కులై మధువు సిందెదునట్టు లలంతియంతలా
తునుకనుడుల్ జిలింకించి, కలదో! మఱిలేదో! రసంబో! భావమో
యని మెదిమెద్దియంచుఁ గవులఱ్ఱులు సాచఁగ మబ్బునీడ డా
గిన నెలరేకసోకు లాలికించెదు నీకవనానఁ గోయిలా!

# కోయిల

గీ. మఱచిపోయిన యేకవిమణిదేడి
గీతికలు పాడు విన్నెదవో తలంప
శాంతియెఱుఁగని యీ మనుసంతతులకుఁ
దెలియఁబడదింతయుఁ దదర్థముల తెఱంగు.

గీ. తగులపుందీపియును, బిడ్డమొగము నెడలఁ
దెగనికాంక్షయు, స్వార్థవృత్తినిరతియుఁ ద్య
జించి, తన దేశమాత సేవించు వీరు
నెవని మఱచితిమో వచింతువు పికంబ!

గీ. నిండుకవుగిండ్ల కెడఁబడి మండు విరహ
మునఁ దపించెడి యే ప్రవాసినులఁగాంచి
మెత్తనగు గుండె జాలిరేకెత్తవచ్చి
తెలుతువో నాయికాదేశములను పికమ!

చం. అకట! నిషాద! చేతు లెటులాడుఁగదోయి! యభేదమోహాకౌ
తుకమున మైజడుల్ మఱచి తూలుకపోతము నేయగా! వధిం
పకు వధియింపకంచు పికమా! యనుకంప తొలంక సాశ్రుగీ
తికలను వేసుకొందా! కలదే? తెలియంగ భవద్విచారముల్.

ఉ. మాత్తెపుటశ్రువుల్ నయనముల్ డిగజాఱఁగ మాటరాని డ
గ్గుత్తికతోడ నంపకపు గూతుఁ గవుంగిటఁ బాయలేనియే
మెత్తనితల్లికన్న చెలిమిన్ మధురంబుగఁ గీరితింతువో
క్రొత్తయిగుళ్ళ మేపరి! యెఱుంగముగా! భవదీయబోధలన్.

గీ. ప్రణయ గాథయో? దారుణ రణకథా క
థనమో? లేక సందేశ గానసకళా క
లాపమో! తేటఁబడదు నీ లలితగీతి
చంచలతనూఁగు మర్త్యప్రపంచమునకు.

గీ. పలు తెఱంగు, లనేక భావములు, భిన్న
రుచులు, కలయునికళలు రేగుచుఁ జలించు
విశ్వమిదె విశ్రమించి నీ విమలబోధ
వినియెడిని తదర్థ మెఱింగికొనెడునాస్థ.

గీ. పసఁబుజేలును నాకమవ్వాంపు జెలుల
కౌఁగిళులఁ జొక్కి సోలెడు కాముకులకు
బోధపడదింతయును నీదు మోహనోక్తి
సొలపులనుమూన్న కలజడిఁ గొలఁపుగాని.

గీ. తర్కముల బోధగాక, సూత్రముల విడక
భాష్యమీమాంసములఁ దేటపడని, తాత్త్వి
కులరహస్యములెటు తీర్పఁగలవో పికమ!
ఆలకింపనున్నారు వేదాంతు లదిగో!

గీ. "కో"యనెడు నీదు మేల్కొల్పు హాయి కలరి
మెలుఁగులిచ్చు పుల్గుల కలకలమువినెదో!
స్వకుల సందేశమని వానుపలిపి, యున్న
యుంచునీగీతి నెటు సమర్థించుకొందు?

గీ. సెలవి నురువులతోడఁ బచ్చికలు రాల
నిలువఁబడు మోములను సాచి నెమరు మఱచి
పాడియావులు నీముద్దు పాటవినుచు
నెదియొ పరమార్థమందుల నొదవుననుచుం.

చం. పసితనమందు నుయ్యేలలపై నునుబొత్తుల పండఁ బెట్టి పో
రుసడల మాడుతల్లు లలరుంగతి నేప్పుడుగీతపాడిరో
యూసలది విస్మృతంబుగ నెనప్పుడె మాయెడ; నిల్చియుండె నీ
దుసుకృతి లేకయున్నఁ గలదో? కలమాధురి యింతనీరుతిన్.

ఉ. పెండ్లికుమారుఁడై చిగురువిందులకేగు వసంతు రాక నిం
డ్లిండ్లకుఁబోయి తెల్పెదు పయింబయి కొమ్మలనంటికన్నె పూఁ
బోండ్లకు రాయబారములో మోహపుతూగయొ పూతగీతమో?
పండ్లను జెండ్లనున్ బసపు ~~పాడెడు~~ పంపెడు పూవుల నోముపాటలో.

గీ. పూలపూజలు సలిపిన మోహనుఁడు వ
సంతుఁ డాతని రాక నీవింత చాట
నేల, కేవల నాంది కాఁజాలదిదియు
చాల పరమార్థమెదో తెల్పఁబోలు పికమ!

చం. మెలమెలఁ బౌఱుకాలువ సమీపమునన్ గడుమెత్తనైన శా
ద్వలమున పయిన్ శయించి, మమతంబాలివోని ప్రియాను
[రాగ ని
ర్మలమదిరాంధసాల సభరంబునఁదూగు కురంగదంపతుల్
సెలిమిమినింగఁ బాడుము ఫలించును నీశ్రమమెల్ల! కోకిలా!

కం. పలికించినదారువుల రు
తులకుఁ జెవులు కోసికొను నధోగతులకు సి
గ్గొలయఁగఁ గలకంఠమ! నీ
కలకంఠ రవామృత మొలుకం బాడెదవో!

గీ. పిదుకు వెన్నెలపాలు తేమొదవు కమ్మ
కప్పురంబిచ్చు ననఁటి చిక్కని మరంద
మొలుకుఁ బూగుత్తి కడుపునఁ దెలియరాదు
నైజభిన్నత సృష్టి సంతానమందు.

గీ. పవనమును దిరస్కరించి మార్దవముఁ బెంచి
నవనవంబగు రసము మొలవరచించి
చిత్రికులకును గవుల కుజ్జీవమును ల
గించు కోకిలా! నీఫూత గీతఫలము.

చం. మినమినలాడు క్రొన్నురుగు మీఁగడ తెప్పలు తేలుచుండఁ
గొండ నెనసి వాఱు కాలువ కెడాపెడ మొల్చిన చెట్లగుంపులో
వినఁబడు "గింగురుల్" సెవులపీడ యొనర్పకమున్న నీమృదు
స్వనమును వెల్లిగొల్పి కవిసంతతులన్ గరుణింపు కోయిలా!

గీ. చెలిమి మానుడు లాలకించినను సరిమె
విప్పి నీభావములను జెప్పినను సరిమె
కాక యుండిన ఫలమేమి కోకిలంబ!
త్వదుపదిష్ట గీతామహాహ్లాదయమువలన.

ఉ. ఇంపగునీదువాణి నుదయించెడి యొక్కొకమాట యొక్క ప్రా
ణంపుసుధాకణంబయి మనంబుల నువ్విళులూరఁ జేయు మో
హంపుభరంబుఁదీర్పక ప్రియంపు తలంపెఱిఁగింప, కింకశాం
తింపులజోలలేల వినుతింపుల లీలలవేల! కోయిలా!

చం. వినఁబడలేదు కృష్ణు వలపింపుల పిల్లనగ్రోవిపాట లిం
కను, జనియింపలేదు కలికాలమునం దల రాధలెందుఁ, జ
ల్లని యమునానదీజలములన్ మొఱలెత్తుక నీవులాడ వా
వులుపడఁక నేటిగాన~~[illegible]~~ కథలో! తలపెట్టఁగమాకుఁ గోకిలా!

గీ. నవరసంబులు పోషించినారు కవులు
నవరసంబులు నీపోషణమున నడచు
తన్మయానందమధురి మోదయభరంబు
గడురు నీగీతి నేమి పల్కుదును పికమ!

గీ. దివ్యసందేశమనుచు సందియముకొంత
కలకలాగీతియను కలకలము కొంత
నైజకంఠస్వరంబను మోజుకొంత
కలిపి కలఁచెదుమమ్ము పాటల పికంబ!

గీ. విసువక యనేకవత్సరాల్ కొనరి కొనరి
ఋతువు దప్పక చాటినయేని నీదు
పాట కర్థంబుసుంతయుఁ దేటపడదు
అటులగుటఁ దావకాదేశ పటుతరోక్తి
యధమ మానవతతికిఁ గాదని తలంతు.

# కనకము

(ఒక స్వప్నము)

౨౦ దం బురదంబడి యెఱ
క్కుండనె కాళ్ళీడ్చుకొనుచుఁ గడు నలసటతోఁ
రెండామడ నడచితి తప
నుం డస్తాచలముఁ జేరను దరిసితిఁ బురిన్.

గీ. పెరుగు నన్నంబు సాపడి ప్రియములాడి
తూఁగులాడెడి నిద్దుర నాఁగలేక
పవ్వళించితి నొక్క తల్పంబునందు
ఎచటికో పోయెఁ బ్రాణంబు లింతలోనె.

గీ. కోడి కూయుచునుండెఁ ‘గొక్కొకో’ యటంచు
అప్పుడు మెలకువగఁదిరె ‘ముద్దాడుచున్న
సొగసుపిట్ట’ చివాలున నెగసిపోయి
నటుల నెద్దియొ విస్మృతి యానుకతన.

ఉ. నేను శయించియున్న రమణీయనిశాంతమునందు, మెత్తనౌ
పానుపులందు నిద్దురలఁ బాయక యుండి రనుంగుచెల్లెలున్
జ్ఞానవతీశిరోమణి, ప్రసన్నగుణాదర నాదుపిన్నియున్
మేనుఁ దెలుంగకుండ నలమెన్ బెనుమైకము వారి నయ్యెడన్.

చ. పడమటిదిక్కునన్ మసఁగునాల్పకయుంచినజాలకంబునన్
సుడివడ ప్రక్కయొక్కపదుచుంబులుఁగయ్యెడదూఱివచ్చి, దా

కడ ~~తెల్లి మద్దు~~ నునుమట్ట గుజ్జుపయిఁ గాళుల నానిచి నిల్చి, జంకెనల్
కడకనులం దొలంక, సయూగారమవస్థల యుంటుదోపఁగన్.

గీ. వలపు చిగిరించె నాముద్దు ఫ్లాలుఁగు కనులఁ
బడినయంతనె, 'యెటులేని పట్టుకొనెను
నాస యంకురమయ్యె నాయంతరమున'
కలదు నాకిట్టి నైజచాపలము కొంత.

గీ. నిదుర లేపితిఁ బిన్నని, పదలెసుప్తి
చెల్లియును, వన్నెలొలికించు చిన్నిపులుఁగుఁ
గైకొనలఁ జూపితిని వారు కనులు విప్పి
నలచికొనుచును నలునిటుఁ గలయఁజూడ.

ఉ. ఆరతినాలపిట్టను సుపాయముగాఁ గడియించుకోలునన్
మీరలు తోడుకండనుచు మెల్లన వారికిఁ జెప్పి, జాలకో
ద్దారపటంబులన్ దిగిచి, దగ్గరియున్, బెదపోయియున్, గడల్
దూఁటియు, వంచిపొంచి, యెటులో! కయి సాచి పులుంగుఁ బట్టితిన్.

గీ. మిసమిసల పుట్ట, మవ్వంపుఁ బసలగుట్ట
సొగసు రతనాలతట్ట, సోయగపుకట్ట
ప్రియములకు మెట్ట, యీ మురిపెంపుపిట్ట
చెలువములపట్ట మేమని పలుకవచ్చు.

గీ. పసుపుచాయ కలదు ఱెక్కకొనలయందు
కదలు పున్నాగ పత్ర రేఖలను బోలి,

పద్మదళఖండ మనసోఁగ పాఱియుఱుత
నలుపుమచ్చయొకండు సొంపొలయుచుండె.

ఉ. మెత్తని పట్టుకుచ్చు కలిమింగయికోకయె పూలగుత్తి నా
యుత్తరుణాంపుఁ బుల్గు కడుపచ్చపు పొందికతో నెసంగు కెం
పెత్తిన దొండపండనగ నింపగు దిద్దిన కోలముక్కు, ఆ
ముత్తెమువంటి పిట్ట పొలుపుం జెలువుం దరమే వచింపఁగన్.

కం. కొనగోరులు నునుపయి వం
గిన మావిచిగుళ్ల పగిదిఁ గెంపెసఁగియు వాఁ
డిని నతినిశితములై వ్రేలి
చినగతిఁ గనుపట్టెఁ గొలఁదిచీలిక లగుచున్.

గీ. నడల కుల్కుబెడంగు, అందంపు మెడను
పెడకుఁ ద్రిప్పుచు తెక్కులార్చెడి సొబంగు
కళుకుఁ దులకించు నొడలి యొప్పుల తెఱంగు
కలదు కఱదెందు లేని ఆకనకమందె.

చ. అలతలువాయగా, జడుపులాఱఁ, బ్రియంబున దువ్వుచున్ గరం
బుల ననుకూల పంజరముపోలికఁ జేసి, వినోదభార వి
హ్వలమతినయ్యనెయ్యమొలయంగను బ్రాణములొక్కయెత్తుగా
వలపునఁ జూచుచుంటి బలవంతమువానివిహంగరత్నమున్.

గీ. పెనఁగులాడుచుఁగొంత, మ్రాగనులుపెట్టి
కదలకయ నిల్చి గొంత, చక్కని నఖాగ్ర

ముల నెఱికలు గోకుచుఁ గొంత, కలఁగి జివ్వన
నెగసియెగసియాసు గొంతనటనఁజూపె.

చ. ఇటులొకకొంతయాటలపయిన్ మమతంగనకంబుతోఁబెనం
గుటఁగనులారఁగాఁ గని యిగుళ్ళయెడం దనుజాలి మోన తె
త్తుట వచియించె పిన్ని! కలదో? సుకుమారమణీ! వినోదలం
పటమతివైపులుంగునకు బొమ్ములువన్నియు, వింతసూచుటల్.

కం. ఒడలెల్లఁ జెమటలెత్తఁగఁ
గడు శ్రమముంబడితి వేమి కనకము గలదీ
కడగండ్లమారిపులుఁగున
కుడిచినఁ గూప్పుండఁ బోవు కొంచెము వట్టా!

కం. వదలఁదగు నీవులుంగును
సదయుఁడవై యాట పాట పయ్యాటలకీ
మృదులద్విజమోపదు, పం
పెదుగాకల యుత్తవారి పిల్లనుబోలెన్.

కం. అని యాడువారి మెత్తని
గానముల సౌరళ్య మలమికొనఁ బలికిన నా
పినతల్లి మాటలను జెవు
లను బెట్టక యిట్టులంటి లాలితఫణితిన్.

శా. పిన్నీ! పుల్గును బట్టరాదనుచు నేవేదాంతమోచెప్పి న
న్నున్నొప్పించితి వింతదాక, యెటులూనున్ డెందమానందశాం

తిన్నిత్యంబుగ? నిశ్చల ప్రమదముల్ నిండారు విజ్ఞాన సం
పన్నుం డౌచుం గృతార్థుం డంచు మునుఋషుల్ పల్కంగ నాలింపవో.

ఉ. డెందము కందళించిన సుడీబండనీక వికారనైజ హా
త్మం బొలగించి, భావసుకుమారత కందక యుండ, నిర్భరా
నంద మరందమొల్కు సుమనస్సరసీజములం బ్రమోదతృ
ష్ణం దనియించుచుండు రసు జ్ఞానులవృత్తము లాలకింపవో.

శా. తల్లీ! ప్రాణికి నైజతృష్ణలగు సాంద్రంబైన యానంద వాం
ఛల్లీలాద్భుతిం గాని చల్లబడ, వుత్సాహ ప్రవాహంబునన్
గల్లోలంబగు నింద్రియంబులు తదేక ధ్యాన విన్యస్త భా
వోల్లాసంబును గూర్చు, శాంతిననవోయుం బిమ్మటం బెల్లుగన్.

మ. అవనీమోహనమైనయాపులుగు మైయందంబు నానందమున్
మివులన్ జూచియుం గేలనూచియు శ్రవోలీలోత్సవంబైనమం
జువచో ధోరణి నాలకించియు, హాసించున్ నామనోవల్లి, ప
ల్లవమై, కోరకమై, ప్రసూనమయిలీలాగుచ్ఛమై స్వేచ్ఛగన్.

మ. నునుపుల్ దేఱు మెఱుంగు టెక్కలను నిండుం గౌగిటం బట్టి యె
త్తినయుత్సాహము, సోయగంపు మెడవాల్ త్రిప్పళ్లు గాంక్షిం [చిచూ
చినయుల్లాసము ప్రాయపుం హాయలమైసింగారమీక్షింపం బం
బిన సంతోసము చెప్పంగా నలవియే! పిన్నీ! విచారింపంగన్

కం. గరువపు నడల బెడంగును
మురిపెపు బంగారు పత్త్రముల యందంబుల్
సురుచిర తారుణ్యాంకిత
తరళంబగు పులుఁగు సొగసుఁదనమును కంటే!

కం. అఱమోడ్పు వెట్టి తెలికను
లరుణిమ వలమెక్క చెక్కుటయుంచుల స్వేదాం
కురములు దొరయు నొయ్యారపు
సరణి ననుభవింప వలపు సాలదు పిన్నీ!

ఉ. కాటుక రేక పొందికలఁ గానఁగవచ్చెడు గుత్తపుమ్రోడ్
బాటిలుతీవె మచ్చలను, బాగుగఁ దీర్చి దిద్దినట్టి లా
లాటిక చంద్రఖండము విలాసము, నాసలు దీటుఁ జూచి యీ
నీటుపులుంగుఁ బోవిడువనేరదు నా మమకార మమ్మరో!

సీ. పలుక లేదింక 'రవ్వలురువ్వ' గలమెత్తి
జిలిబిలి పలుకు ముద్దులు నటింప
చిలుక లేదింక, తెప్పలలోనఁ జిగురెత్తు
నగవు వెన్నెలవన్నె సొగసులెసఁగ
మెలఁగ లేదింకఁ గోమలపదంబులు గుల్క
నడక పొందికలయందములు వెలుఁగ
చెలఁగ లేదింక నాటలయాలంతలు వాసి
చనవు మాలిమి తీపిఁ ననువుపడఁగ

గీ. తనివి యూ లేదింక ముద్దాడికొను ప్రియంబు
తీఱ లేదింకఁ బట్టినకౌఁగిలి కైనను
వదలు వదలు మటంచుఁ బల్కెదవు పిన్ని
ఎటుల నెడఁబాయఁజాలుదు నింతలోనె.

క. అనియిటు లెదురాడెడు నను
విని, యనునయ మొలుకఁ బలికెఁ బిన్నియు మఱలన్
కనికారపు జిప చినుకులు
కనుఁగొలకుల నుండి తొలఁక గద్గదికోక్తిన్.

శా. నా ప్రాణమ్ములు తల్లడిల్లెడిని డెందం బాకులంబయ్యెఁ గ్రీ
డా ప్రీతుండవుగాక యీపులుఁగు బిడ్డన్ వేపెదెందాఁక, తం
డ్రీ! ప్రేమామృతమొల్కు చూపులను దీనిం జూచిపోనిమ్ము, బా
ల ప్రాయమ్మను బాయమిన్ గనులు తేలన్ వైచె సోలింతలన్.

క. తలవాంచి యులంతలు సూ
పులఁగనఁబడ ఖిన్నభావమునఁ గదలదు నీ
పులుఁగుఁబిజిన్నది, వలపిం
పులఁ దగిలిన నీదు మనము పొందదు తనివిన్.

క. పసికూనల విసివించిన
ఉసురు మహాఘోరమగుఁగదోయి కుమారా!
వ్యసనంబులఁ దగిలితివి
మిసలపులుం గేలవచ్చు మిడిమేలముగన్?

శా. నేత్రాంతంబులు శోషవోయిన గతిన్ స్విన్నంబులయ్యెన్, దయా
పాత్రంబీ తొలికాన్పు పిట్ట విడిపింపంబోలు నీపాటికో
పుత్రా! భూతదయాసుధామధురమై పుష్పించు నీచేత మే
మాత్రంబుం జలియింపకే తగిలె హింసారక్తి నింకేమనన్.

మ. ఎపుడో విన్నటులన్ స్మృతిందగులునో యీ! నాయనా! చిన్నిప్రా
యపు రాచిల్కలఁ బట్టరాదనెడి న్యాయంబున్, విచారింపకీ
యపరాధంబున కేల పాలుబడె దీ యజ్ఞాది వేధోండ మా
యపర బ్రహ్మకళామయంబెగద ఛాయాభిన్నమై తోఁచినన్.

మ. కడుపుందీపినొ హా! కుమార! యని కేకల్ వెట్టవ్యాసుండునె
క్కుడు వైరాగ్యమునూని, సర్వసముడై 'కో హ'మ్మటచున్ బరుం
గిడు నా శ్రీశుకుఁజూచి చెట్టులను రక్తింబిల్చుచున్ దన్మయం
బడరన్ ధన్యములయ్యెనంచు మును నీవాలింపవో పుత్త్రుఁడా!

చం. గొనములలోనభూతదయకోమలమంచునునొక్కపల్కు, చే
తనము సమస్తవస్తుగుణతత్త్వమునందును భిన్నకాంతులన్
బెనుపడియుండునంచు మురిపెంబులగీతములన్ రచించి, మో
హనముగ బాడుచుందువదియంతయు నెందరిగెన్ గుమారుఁడా?

చం. అల నలచక్రవర్తి కలహంసము నాఁచిన యప్పుడామె శీ
తల వచనంబులన్ జదువ తల్లిరొ! జాలయినన్ గరంగు నం
చెలమిపఠించుచుందువది యెట్టుల మాఱెను పుత్రి! యాటపా
టల మమకారమున్ విడ వెడందను బుద్ధియదెంత గల్గినన్.

మ. కొడుకా! చెప్పినమాటలన్ వినవు నీకుం దోఁచదేమందు, నీ
పడుచుంబిల్లను బట్టినంతటనె యేభాగ్యంబు నీకబ్బె నె
క్కుడు ముద్దాడి వినోదమారసితి సంకోచింపకే వీడుమా!
యొడియాసంబడఁజూడఁగూడదట యేప్రాణంబునేనిన్ భువిన్.

శా. వెన్నంబోలుగదోయి నీమనసు తీవెన్ వంచి పూల్గోయ లే
వెన్నండైనను బౌద్ధధర్మముల నేమేమో ప్రబోధింతు వీ
వన్నెంజిన్ని పులుంగుఁబట్టికొని ముబ్బాముల్ వడంజేయఁగా
జన్నే? గాదిలిపుత్ర! చెడ్డపనులం జాలింపలేవే యిఁకన్.

గీ. పాలుగారెడు నీపిట్ట ప్రాయమైన
అలసి సొలసి యవస్థల లలిత లలిత
ముగుచు గన్పట్టు వగచిన్నెలైనగాని
తరుణ కరుణాస్వభావ పాత్రములుగావా!

చం. కలనయినన్ వికారమును గానక, ప్రాణములెల్ల నీపయిన్
నిలిపి, తదేకనిశ్చలత నిండుమనంబున నిన్నుఁజూచుచున్
మెలఁగెడు పిన్నిమాట చెవినింపగదోయి కుమార! ఇంక నీ
పులుఁగునువీడి నామదికి మోదము శాంతముగొల్పుమియ్యెడన్.

కం. అని పరవశయై కరుణము
తొణకన్ వచియించెనామె, తోడ్తోడన నా
మన మెదియొ వికారపడన్
గనకంబును నెగిరిపోయెఁ గలలో నంతన్.

## స్వప్నశాంతి

మ. కలలో ముద్దులుసూపి యొకకనక మేగఁ దాని నెయ్యంపు తీ
పుల కారాటమునంది కుందుహృదయంబుఁ శాంతిసేయుందలం
పుల నస్మత్కవితాశుకిఁ బనిచితిఁ భూలోక మీక్షించి యొం
దుల నేనిఁ గనకంబుబిల్చికొనుచుఁ దోతెంచునఁ భ్రాంతితోఁ.

# ధ్యానిబుద్ధప్రతిమ

మ. బహుళాధ్యాత్మిక దివ్యసత్యసుషమావ్యాకీర్ణ తత్ దృక్సరో
రుహపాళీద్వితయంబు యోగనియమారూఢస్థితిన్ మూసి, దు
స్సహ బాహ్యస్ఖలిత ప్రపంచదురవస్థా దూరసంసిద్ధికై
యహాహా! చూచెదెయాత్మబోధన నిరీక్షాపేక్ష శిక్షావిధిన్.

మ. బయలన్ గాంచినఁగాననయ్యెడు జరాభారవ్యథాదుస్సహా
ర్తియుతక్షోభలటంచు నెంచి పటువక్రీభూత దుష్కాలసం
చయ సంచార వికార మారసి, యపస్మారక్రియ ప్రవృత్తి రో
సియె, నేత్రంబులు మూసితే! హృదయవంశీగాన మాలింపగన్.

మ. సమసెన్ బ్రాచ్యమహత్వతత్వము, కళాచాతుర్యముల్
మాసె, వా
సె మహాధర్మయుత ప్రశస్తమతముల్, జీర్ణించె సౌందర్యభా
వము, క్షీణించె స్వధర్మగౌరవము, తీవ్రంబై పరాచారదా
స్యము రాణించెను భారతీయుల యవస్థన్ జూడలేనంచు నే
త్రములన్ మోడ్చి హృదంతరంగమున స్వారాజ్యంబు నీక్షించెదే!

మ. నటనంబాడెడు నెమ్మొగంబున చిదానంద ప్రభాలక్ష్మి సం
ఘటితధ్యానవిలాసమూర్తి హృదయాకాశంబునన్ వెల్గు బ్ర
స్ఫుటవిజ్ఞాన కళాంకురస్తబకితజ్యోతిః ప్రకాశంబు ము
చ్చటగా జూపెడు సాధుమాధ్వగుణగుచ్ఛవ్రాతమా! గౌతమా.

ఉ. ఆసలఁబోనడంచి విషయాదిశరీరసుఖంబులన్ నిరా
యాసమునన్ ద్యజించి పరమార్థమెఱుంగమనంబలంచి, వి
శ్వాసమునించి సర్వసమభావము నెంచి, విశుద్ధతన్మయా
భ్యాసముఁ బెంచి, దివ్యపరమావధిఁ జూపెడునీదుమూర్తియున్.

# కవిత

తేట లయిన పుణ్యారణ్య ♦ వాటికలను
బుట్టితి సుకుమారి తోఁ ♦ బుట్టుగాఁగ

* * * *

అంద మెగఁబోయు లావణ్య ♦ మాహరించి
తపసినం బసియాడు జీ ♦ వనపుఁ ద్రావి
పెరిగితిని నిత్యకోమల ♦ స్ఫురణలడర
ఇగురుటాకు నెలల వచ్చి ♦ యెండలందు

* * * *

గ్రీష్మమానవేశికలఁ దే ♦ ఱినజలాల
స్నానమాడి శిరోజ గు ♦ చ్ఛములు కడిగి

* * * *

నింగి బాలెంతనడికట్టు ♦ కొంగులనఁగ
జాఱు నతసీపయోద ప్ర ♦ సన్న రేఖ
లందికొని లాగి చీరెగా ♦ నందగించి

* * * *

క్షాళితవిశాల విశ్వరం ♦ గంబునందు
నిండువెన్నెల తెలిచాంది ♦ నీలుగట్టి
మొలక పచ్చని ముగ్గులు ♦ పుడమిఁదీర్చి
శారదోత్సవ భోగమ్ము ♦ నలిపి దనిసి

పచ్చిముత్యాల వాయనాల్ ♦ పంచిపెట్టి
ఉదయసతి కోకఁబచ్చుప ♦ య్యెదలుసాచి

*　　*　　*　　*

పత్త్రి వస్త్రాపహారణపా ♦ పంబుకతనఁ
జిన్నవోయిన కొమ్మల ♦ సిగలమీఁద
ఋతుహితస్నాన శోభన ♦ మెదుగ నరసి

*　　*　　*　　*

తడిసితడియని నాజూకు ♦ త్రాళ్ళవలల
భావశుకములు బందాలు ♦ పడ రచించి
ప్రాణిలోకమ్ము నానంద ♦ పథవిలీన
మహా దనంతసౌందర్య సా ♦ మ్రాజ్యమునకుఁ
బెనువలపుఁగొన నారాట ♦ పెట్టుచుంటి,
చిక్కిన శకుంతములకు స ♦ చిత్రమయిన
అమలవాగర్థకేళీర ♦ హాస్యమధువు
నామెతలుపెట్టి సాకితి ♦ ప్రేమవిరియ

*　　*　　*　　*

నాదుసౌందర్య విభవము, ♦ నాదు రేఖ,
నాదుకన్నె సింగారంబు, ♦ నాదుచేష్ట,
నాదునడకల పోడిమి, ♦ నాదుగీతి,
సుమధురంబైన పూజాప్ర ♦ సూనమట్లు
అస్ఖలితమైన కన్నె సొ ♦ యగముచాయ
కనులఁబూజించి మనసుతో ♦ గారవించి

వాణిఁ ద్రావుచునుండిర ♦ రీణాభక్తి
పరిపరివిధాల శోభా త ♦ పస్విజనులు

*  *  *  *

బాలపుష్పము నంటిన ♦ పాపమనుచు,
ముగుదవలె రేకుఁ జెఱఁగుల ♦ మూసికొనిన
మధుర తారుణ్య మర్చనా ♦ మాత్రమనుచు,
అడుగుసోకినకడనెల్ల ♦ నణువులణువు
లగుచు ప్రాణకళలు రాలు ♦ నందమొంచి
కొలుచుచుండిరి భావవి ♦ హ్వాలులుమున్ను

*  *  *  *

నిత్యకౌమార తరుణాభి ♦ జాత్యనగుచు
నింత స్వర్గ్యాకలంకము ♦ నేనిమొఱఁగ.

# ఆచారక్షయము

౧

శ్రీరు తీరుల నలం ♦ కారముల్ ముగ్గులఁ
జిత్రించు మవ్వంపుఁ ♦ జేతిమేల్మి
పూసలతో బొమ్మ ♦ పోసిన యట్లు చ
క్కని కుట్టుపను లల్లు ♦ కౌశలంబు
కైవారములు లేక ♦ యే వలయము లష్ట
దళరేఖల నమర్చు ♦ కలికితనము
పాడేటి రాటాల ♦ పాలు దీసినరీతి
సన్నదారముఁ దీయు ♦ జాణతనము

గీ. తెనుఁగునాఁటి కులస్త్రీల ♦ దినదినంబు
సన్నసన్నగ నణఁగారి ♦ చచ్చుచున్న
వకట! ఈగృహాజీవ దీ ♦ పికలు నిలువ
స్నేహనిధికి భిక్షాటన ♦ సేయరేమొ!

౨

సీ. ఏడాది పొడుగున ♦ నింతతీరిక లేక
చేలలోఁ గష్టించు ♦ సేద్యకాండ్ర
పెద్దపురాణాల ♦ విన నోచుకొనక యూ
రికి దూరులగు దుర ♦ దృష్టజనుల

ఉప్పు కల్లుకుఁ గూడ ♦ నోడ లమ్మవలసిన
ఆధార శూన్యులౌ ♦ అనదవాండ్ర
ఇంటిబానిసచాకి ♦ రే సర్వమని తూర్పు
పడమర లెఱుగని ♦ పల్లెసతుల

గీ. ఎవ్వఁడింక తాంబూర వా ♦ యించుకొనుచు
దరిసి నడుపు పజాహ్లాద ♦ తంత్ర మెపుడు?
అన్నకాటక మటులుండ ♦ నావహించె
భూమి నానంద దుర్భిక్ష ♦ మును సఖుండ!

3

సీ. వినుపరి కన్నీరు ♦ వినువాకగా బొంగ
సీతమ్మ కష్టాలు ♦ సెప్పిసెప్పి
వెఱ్ఱిగొల్లడు గూడ ♦ నుఱ్ఱూతలూగంగ
వీధిభాగవతాలు ♦ వేసివేసి
ముసలివాండ్రును మీస ♦ ములు త్రిప్పి కాకెక్క
వీరబొబ్బిలికథల్ ♦ వినిచి వినిచి
ఆబాలగోపాల ♦ మావేశమున త్రుళ్ళ
పల్నాటియుద్ధాలు ♦ పాడిపాడి

గీ. పల్లెపల్లెల బ్రాణము ♦ పచ్చగిల్ల
జాతిసుఖము పోషించితి ♦ సర్వకాల
మెచ్చుట సురింగిపోతివో ♦ బిచ్చకాఁడ
కవివి పాటకుఁడవు నీవె ♦ గావె సఖుఁడ!

౪

సీ॥ బువ్వమ్ముబంతులఁ ♦ గవ్వించి వయసుకా
వరముబ్బ పడుచులు ♦ పాడశేరు
గొబ్బితట్టెడు వేళఁ ♦ గూడ కన్నె నెలంత
లరమరలే కాడ ♦ మఱచినారు
తద్దైవండుగల సై ♦ తముయూాల లూగుట
మోటుగా మగువలు ♦ మూసినారు
రుక్మిణిమొదలుగా ♦ రుచిగొన్న బొమ్మల
పెండ్లిండ్లు బాలలు ♦ విడచినారు
గీ. ఏ నిరపరాధమగు క్రీడ ♦ లింతవఱకు
జాతిముఖకళలనదగు ♦ చానలందుఁ
బెంచె సౌందర్యసుఖరుచి ♦ సంచయమ్ము
నా శుభము లస్తమించెడు ♦ నరయరేమొ?

ఓం

# ఒక మాట

౧

పుస్తకము హస్తభూషణంబుగ ధరించి
నడతు వీవీధి నెవఁడవో పడుచువాఁడ!
మృదులముఖియు, నర్థోన్ముక్తహృదయయైన
ఈ పరవశగాయనిఁ బిల్తు రేమి పేర?

౨

పంకబద్ధములయి దిగఁబడెడు త్రోవ
లందుఁ గా ల్పెకలింపలే కలసి సొలసి
పోవు పాడియావులు తలంపునకుఁ దెచ్చు
భావగర్భనిర్భరములౌ పద్యగతుల.

౩

పృథుమున నిగ్గుచేవ లూహించి గొప్ప
గండ్రగొడ్డండ్ర నఱకేటి కాష్టపతులు
స్మృతికిఁ దెత్తు రయోమయశ్లేష కుటిల
కవచములు చీల్చు గూఢవ్యాఖ్యానములను.

౪

హారితశాటీకషణ మనోహరనితంబ
యయి ధరణి మేఘదౌత్యము నాదరించు

అమృతరసవతులై యొప్పె నఖిల వికసి
తార్ద్రసుమములు బాలెంతరాండ్రపోల్కి.

౫

పచ్చగిలిన వసుంధరా భాగ్యసీమ
నెల్లయెడలఁ గన్విందుగా నుల్లసిలుచు
పసుపుబూసిన ముత్తైదువల మొగాల
ననుకరించి గుమ్మడిపూవు లందమయ్యె.

౬

కలికితీగలఁ బ్రణయమ్ముఁ జిలుకరించి
శ్రావణవనస్పతులు పచ్చిరసికులైరి
చెక్కులెత్తని బాలశారికలుగూడ
నీడముఖముల గుసగుస లాడదొడగె.

౭

కం. పలికించిన పలుకఁ డికేఁడు
నలినేక్షణ! తెనుఁగుమీఁటినాఁడేమొ సుకీ
తలసుభగంబుగ నాతోఁ
బలుకుము నీవైన చెలుకుపాలొలుకంగన్.

౮

గీ. మేళవించిన తీఁగెలమీఁద మీటి
యీ జగన్ముగ్ధపదము వాయింతొ? లేక

సఖుఁడు బెజ్జాలువేసి సాజంపు విరతు
లూదుగదీర్చిన వేణు వూదెదవా? చెలియ!

౯

గీ. శ్రుతికిఁ జెవులొప్పగించి రుచు లుదయించు
స్వరకలాపమ్ము నకు మదిన్ వశముఁ జేసి
బాహువులు సాచువాఁడ నీ ప్రణయసుఖసు
గంధబంధుర మగుభావబంధమునకు.

౧౦

గీ. చనవులు, విలాసములు, మనోజ్ఞములు నయిన
భవదమృతరాగభోగబాంధవము లతివ!
నాకుఁ బొడగట్టుచున్న వింత యెడముండి
నను నతిస్పష్టముగ దర్పణమునఁ బోలె.

౧౧

గీ. పెదవికదలించి పలికిన పొదలపొంత
కదలుచున్నవి నవ్వులింకను శుభాంగి!
త్రెంచిపోసిన ముత్యాలతీరుఁదోప
సూత్రమొందుఁ బాజేసితో చూపవమ్మ!

# రాధపిలుపు

మూడునాళ్ళాయెరా మువ్వగోపాల
నినుజూడకేనింక నిలువజాలనుర!

* * * *

కనులలో మెదిలేవు కనకగోపాల
నీచక్కదనమెందు దాచుకోగలవు,
చాటుగా నిలుచుండి పాటబాడేవు,
మరుగున తలవంచి మాటలాడేవు,
ముసుగులో నేమిటో ముచ్చటాడేవు,
తెరలోను రాగాలు తీసేవు కృష్ణ!

* * * *

మురళివాయించరా వరహాలకృష్ణ!
నీజాడలను బట్టుకోఁజాలుదేను
గజ్జెలందెలుమ్రోయ కదపరాకాలు,
నీగుట్టుమట్టెల్ల నే నెఱుంగుదును,

* * * *

నెమిలికుచ్చుతురాయి నిగనిగలాడి
నిను బట్టియిచ్చునంచును తీసినావె?
నీచుట్టుపచ్చగా పూచేనటంచు
బంగారు శాలువాపాతేసినావె?

ఎంతసేపాయెరా యౌవనాంతమున
నీకోసమొంటిగా ప్రాకులాడితిని,
ఎందెందు వెదకినా యీబృందయందు
నీవన్నదే కానరావేల కృష్ణ!

* * * *

పొదలలో పూవువై పోయినావేమొ?
ఆలలో దూడవై యరిగినావేమొ?
తమ్ములలతీయగా ద్రవియించితేమొ?
కలికి వేణువుతోడ కరిగినావేమొ?

* * * *

నిన్నెందుజూతురా చిన్నారికృష్ణ!
ఏమూల వెదికేదిరా మోహనాంగ!

* * * *

వెన్నదొంగిలి కానిపింపకున్నావా?
చీరలెత్తుకపోయి దూరమైనావా?
తరుణులే నిను దారి తప్పించినారో?
మధురలో పౌరులే మఱపించినారో?

* * * *

ఏమిసేయుదునురా నాముద్దుకృష్ణ!
నినుజూడ కేనింక నిలువజాలనుర

రాధను వేధింపరాదురా కృష్ణ
రాధపై కోపింప రాదురా కృష్ణ!
పిలిచిముద్దీయరా ప్రేమాలపించె
కలిసి క్రీడింపరా కళ్యాణకళిక!

# తిలకము

౧

కలిమికన్నియ కలికినుదుటను
కళలుచిమ్ము కనకతిలకమ!
వలపుకృష్ణుని వయసు తేనెకు
పాత్రమయ్యెతిలకమా!

౨

పార్వతీసతి ఫాలతలమున
గర్వరాగముఁ గ్రక్కుతిలకమ!
ధూర్వహుండగు ధూర్జటికి ధృతి
దూలఁద్రోసినతిలకమా!

3

వలువపడతుక వసువునొసటను
మొలకజీవము లొలుకుతిలకమ!
కలిసి బ్రహ్మను కంఠమొత్తగ
కౌగిలించిన తిలకమా!

౪

రచ్చకీడిచి రమణిద్రౌపది
కచ్చెలలుకొని కోకలూడ్చిన
చిచ్చువలె నా చెలువమొగమున
విచ్చిమురడిన తిలకమా!

౫

నరకముపైఁబడి కఱకుకోలల
నరకముసేయుక సాహసముతో
నరకసాగిన నాటిసత్యా
ననమునంటిన తిలకమా!

౬

పెడదకత్తులు వేటలాడే
కడిదిఘోరపు కదనసీమల
తడిసిపీరుల పడుచునెత్తుట
ధన్యమయ్యె తిలకమా!

౭

పరిమళమ్ములు పంతమాడగ
పరువపుంజిగి పైకిపొంగే
సరసకాముక శయనగృహముల
చక్కబెట్టే తిలకమా!

౮

సిగ్గువలదని చెంపలేయుగ
భగ్గుభగ్గని వచ్చువలపును
బిగ్గనిలిపే పెండ్లికూతురు
సిగ్గులేలే తిలకమా!

౯

ఇనపసంకెల లేసిత్రోసిన
వనజముఖి దేవకిలలాటము
నెనసి కంసుని హృదయఫలకము
మొనవగిల్చిన తిలకమా!

# రామలింగారెడ్డి

శా. పిండీపిండని పాడియాఁబోదుఁగులన్ బింబింప కాదంబినీ
కాండం, బుర్వ్వరపచ్చకోకలను సింగారింప నీవేళ పూ
దండల్ దక్కను ద్వారబంధముల సంధానించి ప్రేమోదయా
ఖండస్వాగతమిత్తు రాంధ్రు లనురాగస్ఫూర్తి రెడ్డ్యగ్రణీ!

శా. ఆజన్మార్గ్మగభీరక దిగ్విజయకన్యాకంచుకంబౌ కుసుం
బాజెండా నెగగట్టి, వాఙ్మయసరోమాధ్వీపిపాసారతిన్
మోజుల్ మీరగ మాయనుంగు తెనుగుంబూదోటఁ బోషించి రే
రాజుల్, తత్ప్రతిభాంక రెడ్డి కులధీరప్రాచురీచ్ఛాయనీ
తేజోరూపమునందుఁ జూచెదము ప్రీతిన్ రామలింగాగ్రణీ!

సీ. తొడిమయుఁ బూవు న ♦ దుకుపొందికలుసూపు
పదభావముల కొక్క ♦ పొన్పమర్చి
విడెపువన్నియపెద ♦ వి మెఱుంగలదినట్ల
లంకారముల నర్థ ♦ లక్ష్మి నేలి
లతికనికుంజవ ♦ లయమల్లినరీతిఁ
గథకు తెంపులులేని ♦ గమకమిచ్చి
కలహంస కొలనియ ♦ లలఁ బ్రోదిగొనుభంగి
నుడుల కొయ్యారంపు ♦ నడలునేర్పి

గీ. రసిక రుచిరోపగూహన ♦ ప్రమదమొకట
వీరునిజభుజాస్ఫాలనో ♦ ద్వేగమొకట

ప్రకృతి తనవశమైనట్లు ♦ ప్రతిభతోడ
భారతమ్మేలె నేకవి ♦ బ్రహ్మపాళి.

చ. అతని తెనుంగుతీప్పులర♦హస్యములన్ గ్రహియించితప్ప్రిభా
యుతజయలేఖనీముఖ ని ♦ రంకుశపాలిత భారతీకళా
న్వితరసరేఖ రాగిలిన ♦ నేర్పరివంచు, త్వదీయభావలా
లితవిలసద్విపంచిఁ గది ♦ లింతుము నేఁడు కుతూహలంబునన్.

సీ. చవిఁజూచితి స్వతంత్ర ♦ చైతన్యభావనా
మాంసలాంగలకవి ♦ హంససూక్తి
పాటించితివి స్వైర ♦ భావభోగరిరంస
నెసఁగుపరాసుల ♦ రసికలిప్స
క్రీడించితివి ప్రౌఢి ♦ పేడెత్తు సూరన
సుకవివాగ్దోహద ♦ శోభనమున
వెలయించితివి కండ ♦ గలతెనుంగునఁగావ్య
తత్వ మానందసూ ♦ త్రముల సరణి

గీ. నేఁడు నీకన్ననీయాధు ♦ నికమహాంధ్ర
వాఙ్మయమునడిపింప నె ♦ వ్వఁడునమర్థు
డెలమి నీకంకణము ధరి ♦ యించియుండు
త్రోవదీయుము రామలిం ♦ గావతంస!

# కలియుగార్జునుడు

(శ్రీ గుండవరపు అప్పారావుగారు.)

ఉ॥ కూరిమి నీరదంపతుల♦కున్ జనియించిన భారతీయు, లా
చారణపోధురీణులయి ♦ సాధనఁ జేసి గడించి రేద్వేష
ద్దారుణదారుణంబయిన ♦ ధర్మధనుస్సు, తదీయ తేజ మిం
పారగ గాచు మా కలియు♦గార్జును నప్పయధన్వి నెవ్వఁడున్.

సీ. విన్నాము కడుపులో ♦ నున్న కండలు కద
లంగ భారత రణ ♦ రంగచరిత
చెవియొగ్గినాము, పు♦చ్చినశల్యములు పూంప
గింప రామాదుల♦యుంపకోఁత
ఆలించితిమి గుండె♦లదరఁ బల్నాటి వీ
రుల గండ్రగొడ్డండ్ర ♦ రోషపదము,
అవధరించితిమి క♦న్గవ వేడియెఱుపెక్క—
రాజపుత్రుల యుల్లె ♦ త్రాళ్లమ్రోఁత
గీ. భావమున; నంతెకాని మా ♦ పాపవశతఁ
జూచినది లేదు, చూడగా ♦ నోచలేదు
నేటికి ధనుస్సునెత్తి సం ♦ ధించినావు
మా యదృష్టంబిదియె అప్ప ♦ రాయధన్వి!

ఉ. వ్రాసినవ్యాసవాక్యముల ♦ భావభరంబెఱుఁగంగలేని వ
న్నాసుల, మిట్టిమీఁమగలి ♦ నమ్మనకుం దగువీరగౌరవో
ల్లాసము నెట్టుసల్పఁగఁగ♦లారము, మాటలులేనిమాదు వి
శ్వాసమె వచ్చుకప్రభుని ♦ వాళిగ గైకొను మప్పరాణ్మణీ!

సీ. వల్లెఁజెప్పిన వేద ♦ పన్నాలువర్జించి
బాణదేశికుఁడైన ♦ ద్రోణుశక్తి
మంత్రోదకముల ని ♦ ర్మలమైనచేదోయి
రక్తాంజలిడిన భా ♦ ర్గవిసుదీక్ష
అమృతతేజోభూత ♦ మయిన గంటమువీడి
కత్తిదాలిచిన తి ♦ క్కనయాశస్సు
గోచీవదల్చి కం ♦ గులవీరకాశేఁ గ
ట్టిన యాసపోత ఘ ♦ టుని తపస్సు

గీ. బ్రాహ్మణుఁడవయి ధనువుఁజే ♦ పట్టినట్టి
సీభుజాయుగళీపీఠి ♦ నిలుచుగాత
ఆంధ్రలోకద్రోణాచార్యుఁ ♦ డనెడికీర్తి
నోయుదువుగాత, శ్రీ,యాస్ప ♦ రాయధన్వి!

# శుద్ధసూచిక

| పేజీ. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౬ | ౫ | చదిక్రలం | చందిక్రలం |
| ౭ | ౬ | మణీ | మాణిక |
| ౧౯ | ౧౦ | హాదమును | హ్లాదమును |
| ,, | ౧౬ | యొడ్డెక్కితివి | యొడ్డెక్కితిని |
| ౨౦ | ౨ | రేఁవు | రేవు |
| ౨౦ | ౧౪ | సుకవికిస్వాఛీన | స్సుకవి కస్వాధీన |
| ౨౭ | ౫ | మథుపాతము | మధుపాత ము |
| ౩౦ | ౧ | సిగలో | సిగలలో |
| ౩౩ | ౬ | చెవ | చేవ |
| ౩౮ | ౧౬ | ధవళిమమని | ధవళిమ యని |
| ౪౪ | ౧౫ | వేలెత్తి | వ్రేలెత్తి |
| ౫౦ | ౯ | వెచి | వేచి |
| ౫౪ | ౨౨ | సరి | పడి |
| ౫౫ | ౨ | కెమ్మెర | తెమ్మెర |
| ,, | ౭ | లోవువారు | బోవువారు |
| ౫౮ | ౧౦ | ఎవతవు | ఎవతెవు |
| ౫౭ | ౭ | భుజించు | భుజియించు |
| ౬౨ | ౫ | చెలి | తెలి |
| ౬౬ | ౧౦ | నిచ్చి | విచ్చి |
| ౬౭ | ౧౧ | సంతా్రణభరము | సంప్రీణనమ్ము |
| ,, | ౧౭ | జితించి | జతించి |
| ౮౧ | ౧౨ | పారెదు | పంచెదు |
| ౮౩ | ౭ | వులం......వా | లంను నిక నేటిగానక ఫలో |
| ౮౫ | ౧ | తెలిమద్దు | నునుమద్ది |
| ౮౬ | ౯ | పాలిచిన | మలిచిన |
| ౮౮ | ౧౬ | నారళ్య | సారళ్య |
| ౮౭ | ౧౦ | నానందమూ | నానందమూల్ |
| ౭౦ | ౧౦ | క్రీడాధీ్రతుండ | క్రీడాప్రీతుండ |
| ,, | ౧౧ | తంప్రీ | తండ్రీ |